# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ జనశ్రేయస్సే మా ఆశయం

సంపుటి: 01 | సంచిక: 173 | ఎడిటర్: మార్పు సాయికుమార్ | బుధవారం, 16 అక్టోబర్, 2024 | పేజీలు 08 | వేల రూ: 05/-

Published From Kurnool : Circulated at 'Kurnool Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను.

Janam Reporter

ఆంధ్ర, తెలంగాణలో వెలువడుతున్న జనం రిపోర్టర్ దినపత్రికకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల రిపోర్టర్స్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. తెలుగు భాషపై అవగాహన, వార్తలు వ్రాయగల సత్తా ఉన్న కొత్త వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

మరిన్ని వివరములకు: www.janamreporter.com

9398156948


## తెలంగాణలో కొత్త రైల్వే జంక్షన్

- నలొండ జిల్లా విష్ణుపురం స్టేషన్‌లో ఏర్పాటు
- మారనున్న స్టేషన్ రూపురేఖలు
- అక్కడ ట్రైన్ల రద్దీ పెరుగుతుండటంతో అధికారులు ఈ నిర్ణయం

మిగత 2 లో




## ఫ్రీక్వెన్సీ నేవీ రాడార్ కేంద్రంను అధికారులతో కలిసి శంఖుస్థాపన

- ఈ ప్రాజెక్ట్ మన దేశానికి అత్యంత ఉపయోగకారమైనది
- నేడు అబ్దుల్ కలాం జయంతి నాడు శంకుస్థాపన పనులు ప్రారంభించదం హర్షణీయం
- కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు
- 1990 సవత్సరం లో ఈ ప్రాజెక్ట్ తమిళనాడు లో ప్రారంభించారన్నారు.
- దేశ రక్షణ భద్రత విషయంలో కేంద్రం మరింత కట్టుబడి పనిచేస్తుందని అన్నారు.

2 లో




వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15 (జనం రిపోర్టర్) మంగళవారం వికారాబాద్ జిల్లా పూడూర్ మండలం దామ గుండం అటవీ ప్రాంతం నందు ( వి ఎల్ ఎఫ్ ) వెరీ లో ఫ్రీక్వెన్సీ నేవీ రాడార్ కేంద్రంను రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి , నేవీ అధికారులతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రాజెక్ట్ దేశానికి అత్యంత ఉపయోగకరమైనదని , దేశం యొక్క బలమైన మరియు భద్రత కోసం ఈ రకమైన స్టేషన్లు మన దేశానికి అత్యంత ముఖ్యమైనవి అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌కి కృతజ్ఞతలు తెలిపారు. దేశ భద్రత రక్షణ విషయంలో రాజకీయాలు చేయడం లేదని అన్నారు. పూర్వం కమ్యూనికేషన్ మరియు సమాచారం కోసం ఈగల్ మరియు ఇతర పక్షులను ఉపయోగించే వారని, కమ్యూనికేషన్ వ్యవస్థను వేగంగా అభివృద్ధి చేస్తున్నామని , ఇతర కమ్యూనికేషన్‌ల వ్యవస్థను బలోపేతం చేస్తు ఉపయోగిస్తున్నామన్నారు. గత ముప్పై సంవత్సరాల నుండి మన దేశం కమ్యూనికేషన్ వ్యవస్థను అభివృద్ధి చేస్తోంది.

నవంబర్ 20న మహారాష్ట్ర

## అసెంబ్లీ ఎన్నికలు

- 23న ఫలితాలను ప్రకటించనున్నారు.
- కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించింది.
- ఒకే విడుతలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు సీఈసీ రాజీవ్ కుమార్ వెల్లడి
- 20.93 లక్షల మంది తొలిసారి ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.

2లో

## హైదరాబాద్ శివారు రైతుకు చేయూత

- రేవంత్ సర్కార్ సరికొత్త ఐడియా
- అంకుర సంస్థల ఏర్పాటుకు ప్రోత్సాహకం
- ఇక్కడ పండే పంటలను మెట్రో నగరాలకు పంపించాలని యోచిస్తోంది.
- రైతులకు ట్రాన్స్‌పోర్టు ఖర్చులు మిగలటంతో పాటు లాభదాయకంగా ఉంటుందని అధికారులు భావిస్తున్నారు

మిగత 2 లో



ఏపీవ్యాప్తంగా విస్తారంగా

## వర్షాలు

- పలు జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవులు
- బుధ, గురువారాల్లో రాయలసీమ, దక్షిణకోస్తా జిల్లాలలో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ నివేదికలు హెచ్చరిస్తున్నాయి
- బుధవారం తిరుపతి, చిత్తూరు, ప్రకాశం, సత్యసాయి, అనంతపురం జిల్లాలలో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు.
- ఈ విషయంపై ఆయా జిల్లాల కలెక్టర్లు ఆదేశాలు ఇచ్చారు.
- మరోవైపు తిరుమలలోనూ మంగళవారం భారీ వర్షం కురిసింది.

మిగత 2 లో



సిరిమాను పండుగ..

## మది నిండుగ

- అంబరాన్ని తాకిన సిరిమాను సంబరం
- నిర్దేశించిన సమయానికే ప్రారంభం
- ఊహించనదాని కంటే అధిక సంఖ్యలో భక్తులు రాక
- తొలిసారి కోటలోకి భక్తులు



విజయనగరం, కలెక్టరేట్, అక్టోబరు 15: విజయనగరం ఇలవేల్పు, చల్లని చూపుల తల్లి పైడితల్లమ్మ సిరిమాను ఉత్సవం అంబరాన్ని తాకింది. అశేష జనవాహిని పైడిమాంబ నామస్మరణ మధ్య మంగళవారం మధ్యాహ్నం 3.30 గంటలకు చదురుగుడి వద్ద సిరిమాను కదిలింది. మూడు లాంతర్లు నుంచి అంబటి సత్రం జంక్షన్, మూడు లాంతర్లు నుంచి గంటస్తంభం, మూడు లాంతర్లు నుంచి కోట జంక్షన్ ఇలా నలుచెరుగులా భక్తజనసంద్రమైంది. మధ్యాహ్నం 3.30 గంటలకు అమ్మవారి పరివారం పాలధార, బెస్తావారి వల, అంజలి రథం ముందుకు కదలగా సిరిమాను అదే దారిలో నడిచింది. మిగత 2 లో

## తెలంగాణలో వర్షాలు



- నేడు పలు జిల్లాల్లో వానలు
- ఎల్లో అలర్ట్ జారీ
- బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో వర్షాలు కురుస్తాయన్నారు.

తెలంగాణలో వర్షాలపై హైదరాబాద్ వాతావరణ కేంద్రం కీలక అప్డేట్ ఇచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని చెప్పింది. నేటి నుంచి మూడ్రోజుల పాటు వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో సగటు సముద్ర మట్టం నుంచి 5.8 కిలోమీటర్ల ఎత్తున ఆవర్తనం ఒకటి కేంద్రీకృతమైందని తెలిపింది. మిగత 2 లో

## ఏపీ కేబినెట్ భేటీ

- కీలక ప్రతిపాదనలపై చర్చించే అవకాశం
- కేబినెట్ ముందుకు నూతన పాలసీలు
- కొత్త ప్రభుత్వం రూపొందించిన నూతన పాలసీలపైనా మంత్రివర్గ సమావేశంలో చర్చ
- చెత్త పన్ను రద్దు
- దీపావళికి ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం
- మహిళలపై దాడుల కేసులను విచారించేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటు
- ఏపీ కేబినెట్ చర్చించే అవకాశం ఉంది.

మిగత 2 లో



# తెలంగాణలో కొత్త రైల్వే జంక్షన్

తెలంగాణలో రైల్వే లైన్ల అభివృద్ధిపై రైల్వేశాఖ ఫోకస్ పెట్టింది. పలు కొత్త ట్రైన్ మార్గాలను ప్రతిపాదించారు. హైదరాబాద్ నగరంలో ప్రస్తుతం ఉన్న మూడు స్టేషన్లతో పాటుగా చర్లపల్లి రైల్వే టెర్మినల్ కూడా అందుబాటులోకి వస్తుంది. ఇక రాష్ట్రంలో మరో కొత్త రైల్వే జంక్షన్ కూడా అందుబాటులోకి రానుంది. ఏపీలోని గుంటూరు–నడికుడి మార్గంలో నల్గొండ జిల్లా సరిహద్దులో విష్ణుపురం రైల్వేస్టేషన్ ఉన్న సంగతి తెలిసిందే. ఈ స్టేషన్‌ను రైల్వే జంక్షన్‌గా మార్చాలని సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు నిర్ణయించారు. దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద 20 వేల మెగావాట్ల సామర్థ్యంతో తెలంగాణలోనే అతిపెద్ద థర్మల్ ప్లాంటును నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. దీనికి సమీపంలోనే ఈ విష్ణుపురం రైల్వే స్టేషన్ ఉంది. యాదాద్రి థర్మల్ ప్లాంటుకు ప్రతిరోజూ 21 రైల్వే వ్యాగన్లలో కరీంనగర్ రామగుండం నుంచి బొగ్గు ట్రాన్స్‌పోర్టు చేయాల్సి ఉంటుంది. జాన్‌పహాడ్ మార్గంలో ప్రస్తుతం ఉన్న ట్రైన్ లైనుకు అదనంగా మరోలైను నిర్మిస్తున్నారు. వీటన్నింటిన దృష్టిలో ఉంచుకొని విష్ణుపురం స్టేషన్‌ను జంక్షన్ చేయాలని అధికారులు ప్రతిపాదించారు. సాధారణంగా మూడు ట్రైన్ మార్గాలు కలిసే స్టేషన్‌ను జంక్షన్‌గా మార్చేందుకు వీలుంటుంది. గుంటూరు–బీబీనగర్ రైల్వే లైను ప్రస్తుతం ఒకే మార్గంగా ఉంది. దీన్ని తాజాగా రెండు వరసలుగా విస్తరిస్తున్నారు. మిర్యాలగూడ –గుంతకల్లు రైల్వే లైను సైతం త్వరలోనే అందుబాటులోకి రానుంది. ఈ ట్రైన్లు అందుబాటులోకి వస్తే విష్ణుపురం రైల్వే స్టేషన్‌లో రద్దీ మరింత పెరిగే అవకాశం ఉంది. ఇక గుంటూరు, జాన్‌పహాడ్ లైను, వీర్లపాలెం థర్మల్ ప్లాంటు ట్రైన్ మార్గాలు సైతం ఇక్కడ కలుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇక్కడ జంక్షన్ ఏర్పాటు చేయాలని రైల్వే అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం రైల్వే లైన్ల నిర్మాణ పనులు సాగుతుండగా.. త్వరలోనే జంక్షన్‌కు అవసరమైన విద్యుత్తు, రైల్వే సురక్షిత సౌకర్యాలు కల్పించనున్నారు. భవిష్యత్తులో ట్రైన్ ప్రమాదాలు జరగకుండా నియంత్రించే 'కవచ్' టెక్నాలజీని సైతం ఇక్కడ ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. యాదాద్రి థర్మల్ ప్లాంటుకు 5 కిలోమీటర్ల మేరకు రైల్వే లైను ఏర్పాటు చేస్తున్నారు. దీనికి అనుసంధానంగా రైల్వే జంక్షన్‌లో అవసరమైన పనులు జరిపించాలని రైల్వే ఉన్నతాధికారులు నిర్ణయించారు.

# హైదరాబాద్ శివారు రైతుకు చేయూత

హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో పంటలు సాగు చేసే రైతులకు తీపి కబురు. ప్రస్తుతం ఆయా రైతులు కూరగాయలు, పండ్లు పండిస్తుండగా.. వాటిని బోయిన్‌పల్లి వ్యవసాయ మార్కెట్, సమీపంలోని రైతుబజార్లలో విక్రయిస్తున్నారు. అయితే పెట్టుబడి, రవాణా ఖర్చులు, కొంత లాభం వేసుకుని వాటిని అమ్మేసుకుంటున్నారు. ఇక నుంచి రైతులకు రవాణా ఇబ్బందులు తలెత్తకుండా రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకునేందుకు రెడీ అయింది. రైతులు పండించిన పంటలకు మార్కెటింగ్, వ్యవసాయేతర పనులు చేస్తున్న యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు స్టార్టప్ సంస్థలను ఏర్పాటు చేయాలని భావిస్తోంది. పండ్లు కూరగాయలు పండిస్తున్న రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాద్ జిల్లాల రైతులకు చేయూతనందించేందుకు రేవంత్ సర్కార్ చర్యలు చేపట్టనుంది. వ్యవసాయ, వ్యవసాయేతర అంకుర సంస్థలను స్థాపించేందుకు సిద్ధమైంది. ఈ మేరకు వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులు ఇప్పటికే సన్నాహాలు మొదలుపెట్టారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా అన్నదాతల వద్దకే వెళ్లి..కూరగాయలు, పండ్లను కొనుగోలు చేసేందుకు అవసరమైన స్టార్టప్ సంస్థలు ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో పండ్లు, కూరగాయలను పండించే రైతులు ఎక్కువగా ఉన్నారు. అయితే రైతులకు చేయూతను ఇచ్చే విధంగా అంకుర సంస్థలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ అంకుర సంస్థల ఏర్పాటుతో హైదరాబాద్ నగరానికే కాకుండా బెంగళూరు, చెన్నై, ముంబయి వంటి నగరాలకు ఇక్కడ పండిన పండ్లు, కూరగాయలు, పూలను పంపించేందుకు నెట్‌వర్క్ ఏర్పడుతుందని అధికారులు భావిస్తున్నారు. ఆయా నగరాల్లోని ఫైవ్‌స్టార్ హోటళ్లు, కార్పొరేట్ సంస్థలు, ఇతర కంపెనీలకు ఈ పంట ఉత్పత్తులు పంపించనున్నారు. ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా దాదాపుగా 75 వేల ఎకరాల్లో కూరగాయలు, పండ్లు, పూలను రైతులు సాగు చేస్తున్నట్లు గుర్తించారు. కూరగాయలు, పండ్లను ఎక్కువగా హైదరాబాద్, బెంగళూరు నగరాల్లోని మార్కెట్‌లకు రైతులు తరలిస్తున్నారు. అయితే వారికి ఆ రవాణా టెన్షన్ లేకుండా అకుంర సంస్థల ద్వారా వ్యవసాయ ఉత్పత్తులు ట్రాన్స్‌పోర్టు చేసేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. త్వరలోనే ఈ స్టార్టప్ కంపెనీలు ఏర్పాటు కానుండగా.. రైతులు తమ పంటలను లాభదాయకంగా విక్రయించనున్నారు.

# ఏపీవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు

దక్షిణ బంగాళాఖాతం మధ్య భాగంలో ఏర్పడిన అల్పపీడనం బలపడుతోంది. ఇది రానున్న 12 గంటల్లో నైరుతి బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఈ వాయుగుండం గురువారం తెల్లవారుజామున ఉత్తర తమిళనాడు, దక్షిణ కోస్తాంధ్ర తీరాలకు చేరే అవకాశం ఉందని అంచనా వేసింది. దీని ప్రభావంతో రేపు (అక్టోబర్ 16)న శ్రీకాకుళం, విజయనగరం, మన్యం జిల్లా, అల్లూరి, విశాఖపట్నం,కృష్ణా, ఎన్టీఆర్ జిల్లా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్ఆర్ జిల్లా, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో కొన్నిచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. అలాగే అనకాపల్లి, కాకినాడ, కోనసీమ జిల్లా, గోదావరి జిల్లాలు, ఏలూరు జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. మరోవైపు అల్పపీడనం ప్రభావంతో దక్షిణ కోస్తా తీరం వెంబడి బలమైన ఈదురుగాలులు వీస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. మత్స్యకారులు వేటకు వెళ్ళవద్దని సూచించింది. మరోవైపు అల్పపీడనం ప్రభావంతో ఇప్పటికే రాష్ట్రంలో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు జిల్లాలలో విద్యాసంస్థలకు సెలవులు కూడా ప్రకటించారు. బుధవారం కూడా కొన్ని జిల్లాలలో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. బుధవారం తిరుపతి, చిత్తూరు, ప్రకాశం జిల్లాల్లో పాఠశాలలు, కళాశాలలకు సెలవులు ఇస్తున్నట్లు ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రకటించారు. మరోవైపు శ్రీసత్యసాయి, అనంతపురం జిల్లాలలో ఈ నెల 17 వరకూ ఇప్పటికే సెలవులు ప్రకటించారు. అధికారులు కూడా జిల్లాలలో కమాండ్ కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. సహాయక చర్యల కోసం హెల్ప్ లైన్ నంబర్లు ఏర్పాటు చేశారు. మరోవైపు తిరుమలలో గత రెండు రోజులుగా భారీ వర్షం కురుస్తోంది. అల్పపీడనం ప్రభావంతో రెండు రోజుల నుంచి తిరుమలలో వర్షం పడుతోంది. మంగళవారం ఉదయం చిరు జల్లులు పడగా.. సాయంత్రం నుంచి మోస్తరు వర్షం కురిసింది. దీంతో క్యూలైన్లలోని భక్తులు ఇబ్బందులు పడ్డారు. మరోవైపు భారీ వర్షాల నేపథ్యంలో ఇప్పటికే టీటీడీ అప్రమత్తమైంది. ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టింది. అందులో భాగంగా అక్టోబర్ 16వ తేదీ వీఐపీ బ్రేక్ దర్శనాలను సైతం రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. కొండచరియలు విరిగి పడే ప్రమాదం ఉన్న నేపథ్యంలో టీటీడీ ఈవో అధికారులతో సమావేశం నిర్వహించి పలు కీలక సూచనలు కూడా చేశారు.

# నవంబర్ 20న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు

న్యూఢిల్లీ : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల9 నగారా మోగింది. కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించింది. 288 అసెంబ్లీ నియోజకవర్గాలున్న మహారాష్ట్ర లో ఒకే విడుతలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు సీఈసీ రాజీవ్ కుమార్ వెల్లడించారు. ఈ నెల 22న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ నెల 29 వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ నవంబర్ 4. నవంబర్ 20న ఎన్నికలు నిర్వహించి.. 23న ఫలితాలను ప్రకటించనున్నారు. మహారాష్ట్రంలో 36 జిల్లాల్లో మొత్తం 288 నియోజకవర్గాలు ఉన్నాయి. 234 జనరల్ సీట్లు కాగా, 25 ఎస్టీ, 29 ఎస్సీ స్థానాలు ఉన్నాయి. 2024 అక్టోబర్ 15 నాటికి మొత్తంగా 9.63 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. 4.97 కోట్ల మంది పురుషులు, 4.66 కోట్ల మంది మహిళా ఓటర్లు ఉన్నారు. అలాగే 1.85 కోట్ల మంది 20–29 ఏండ్ల లోపు వారు కాగా, 20.93 లక్షల మంది తొలిసారి ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. అసెంబ్లీ ఎన్నికల కోసం 1,00,186 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ గడువు ఈ ఏడాది నవంబర్ 26తో ముగియనుంది.

# సిరిమాను పండుగ.. మది నిండుగ

సిరిమానును అధిరోహించిన బంటుపల్లి వెంకటరావు అమ్మవారి ప్రతిరూపంగా భక్తజనాన్ని ఆశీర్వదించారు. ఆ సమయంలో జై పైడిమాంబ అంటూ భక్తులు అరటిపండ్లను విసిరారు. దాదాపు రెండు గంటల పాటు సిరిమాను మూడు పర్యాయాలు కోట శక్తికి నమస్కరించి తిరిగి వచ్చింది. 5.20 గంటలకు సిరిమాను ఊరేగింపు ముగిసింది. కోట బురుజుపైనుంచి పూసపాటి వంశీయులైన అశోక్ గజపతిరాజు, సునీలా గజపతిరాజు, సునీతా గజపతిరాజు, వైరిచర్ల ప్రదీప్‌కుమార్ దేవ్, అదితి గజపతిరాజుతో పాటు రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, విశాఖ ఎంపీ భరత్, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి, ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు, మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, ఆనందగజపతిరాజు సతీమణి సుధాగజపతిరాజు, కుమార్తె ఊర్మిళ గజపతిరాజు, దేవదాయశాఖాధికారులు సిరిమానోత్సవాన్ని తిలకించారు. డీసీసీబీ కార్యాలయం నుంచి మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ, మాజీ ఎంపీ బొత్స ఝాన్సీలక్ష్మి, కుమారుడు సందీప్ తదితరులు తిలకించారు. పూజారి బంటుపల్లి వెంకటరావు మధ్యాహ్నం 12.15 గంటల సమయంలో హుకుంపేట నుంచి ఉల్లివీధి, కన్యకాపరమేశ్వరి ఆలయం, గంటస్తంభం మీదుగా మూడు లాంతర్ల వద్దనున్న చదురుగుడికి చేరుకున్నారు. సిరిమాను రథం కూడా హుకుంపేట నుంచి బయలుదేరి వచ్చింది. అమ్మవారి పరివారంగా భావించే అంజలి రథం, బెస్తావారి వల, పాలధార వంటివి కూడా నిర్దేశించిన సమయానికే చదురుగుడికి చేరుకున్నాయి. సిరిమానోత్సవానికి ఊహించని సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. తొలేళ్ల రోజు అర్ధరాత్రి వరకూ ఉత్సవంలో పాల్గొన్న భక్తులు మంగళవారం జరిగే సిరిమానోత్సవంలో భారీగా పాల్గొన్నారు. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకూ సిరిమాను రూపంలో వచ్చే పైడిమాంబను దర్శించుకునేందుకు ఉవ్విళ్లూరారు. కలెక్టర్ అంబేద్కర్, ఎస్పీ వకుల్‌జిందాల్ ఉత్సవాన్ని ప్రణాళికతో ముందుకు నడిపించారు. సిరిమానోత్సవం రాష్ట్ర పండుగగా గుర్తించిన నేపథ్యంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రభుత్వం తరుపున పట్టువస్త్రాలను సమర్పించారు. ఉదయం 10 గంటల ప్రాంతంలో చదురుగుడికి వచ్చిన ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. పైడిమాంబ సిరిమానోత్సవాన్ని పూసపాటి వంశీయులు కోట బురుజు పైనుంచి వీక్షించడం ఆనవాయితీగా వస్తోంది. తొలిసారిగా భారీ ఎత్తున సామాన్యభక్తులు సైతం కోట బురుజుపైకి ఎక్కి సిరిమాను ఊరేగింపును వీక్షించారు.

# ఫ్రీక్వెన్సీ నేవీ రాడార్ కేంద్రంను నేవీ అధికారులతో కలిసి శంఖుస్థాపన



దేశం బలమైన మిలిటరీని నిర్మించడానికి కట్టుబడి ఉందని , కొందరు వ్యక్తులు ఈ ప్రాజెక్ట్ గురించి తప్పుడు సమాచారాన్ని సృష్టిస్తున్నారని అన్నారు. ఈ ప్రాజెక్ట్ వల్ల పర్యావరణానికి హాని కలిగించదని మరియు పర్యావరణానికి ప్రకృతికి ఎలాంటి నష్టం జరగదని అన్నారు. దేశ రక్షణ భద్రత విషయంలో కేంద్రం మరింత కట్టుబడి పనిచేస్తుందని అన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ దేశ రక్షణ శాఖ కు సంబంధించి నేవీ రాడార్ స్టేషన్ ను ప్రారంభించుకోవడం హర్షనీయమని, మిషన్ ను తాయారు చేసే అన్ని వ్యవస్తలు హైదరాబాద్ లో దుర్తింపు పొందినవని, దేశాముంటేనే మనముంటామని , మనముంటేనే ప్రాంత ముంటుందని అన్నారు. దేశ బద్రత కు సంబంధించిన విషయం లో రాజి పడకూడదని ఈ కార్యక్రమాన్ని ముందుకు కొనసాగించాలని కేంద్ర మంత్రి గారిని కోరడం జరిగిందన్నారు. దేశ బద్రతకు ముప్పు ఏర్పడే పరిస్టితుల నుండి కాపాడే రాడార్ కేంద్రాన్ని ప్రారంభిచడం హర్షనీయమన్నారు. 1990 సవత్సరం లో ఈ ప్రాజెక్ట్ తమిళనాడు లో ప్రారంభించారన్నారు. ఇప్పటి వరకు ఎలాంటి నష్టం జరుగాలేదన్నారు.ఈ ప్రాజెక్ట్ వల్ల పర్యావరణానికి ఎలాంటి నష్టం వాటిల్లదని అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ , శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, రాష్ట్ర అటవీశాఖ మంత్రి కొండా సురేఖ,, ఏం పి లు కొండా విశ్వేశ్వరరెడ్డి, డికే అరుణ, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి, శాసనసభ్యులు రాంమోహన్ రెడ్డి, కాలే యాదయ్య, బి మనోహర్ రెడ్డి, నేవీ చీఫ్ అడ్మిరల్ ది నిష్ త్రిపాటి , సబ్ కలెక్టర్ ఉమా శంకేర్ ప్రసాద్, అదనపు కల్లెక్టర్ లింగ్యా నాయక్, ఉమా హారతి , నేవీ ఉన్నతాధికారులు, జిల్లా ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణలో వర్షాలు

ప్రభావంతో తెలంగాణలో తూర్పు, ఆగ్నేయ దిశల నుంచి గాలులు వీస్తున్నాయి. ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయన్నారు. ఈ మేరకు నేడు ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మహబూబ్ నగర్, కరీంనగర్, ఖమ్మం, మెదక్, నల్గొండ, హైదరాబాద్, రంగారెడ్డి, ములుగు జిల్లాల్లో వర్షాలు పడే ఛాన్స్ ఉందన్నారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు నేడు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. పలు చోట్ల పిడుగులు పడే ఛాన్స్ ఉందని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇక రేపు (బుధవారం) ఉమ్మడి నిజామాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్, ఖమ్మం, నల్గొండ, వరంగల్, మహబూబ్ నగర్, నిర్మల్ జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయన్నారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలను జారీ చేశారు. ఇక సోమవారం సాయంత్రం హైదరాబాద్ నగరంతో పాటుగా పలు జిల్లాల్లో వర్షాలు కురిశాయి. నగరంలోని బాలానగర్, ఖైరతాబాద్, హైదర్‌నగర్, ఆల్విన్ కాలనీ, కూకట్‌పల్లి, సుచిత్ర, కొంపల్లి, జీడిమెట్ల, ప్రగతినగర్, పటాన్‌చెరు, మేడ్చల్, దుండిగల్, కృష్ణాపూర్, గండిమైసమ్మ, మల్లంపేట్ తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. వికారాబాద్ జిల్లా తాండూరు, గుండ్ల పోచంపల్లి, బహదూర్‌పల్లి, సూరారం తదితర ప్రాంతాల్లో వానలుపడ్డాయి. వర్షం కారణంగా పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడగా.. వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నేడు కూడా నగరంలో వర్షాలకు ఛాన్స్ ఉండగా.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జీహెచ్ఎంసీ అధికారులు సూచించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో దక్షిణ కోస్తా జిల్లాలో భారవర్షాలు పడుతున్నాయి. నెల్లూరు, ప్రకాశం, విశాఖ జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. రానున్న నాలుగు రోజులు అక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురవొచ్చని వాతావరణ శాఖ వెల్లడించింది.

# ఏపీ కేబినెట్ భేటీ

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం రేపు జరగనుంది. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్ భేటీ జరగనుంది. ఇక ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలకు ఏపీ మంత్రివర్గం ఆమోదం తెలిపే అవకాశాలు ఉన్నాయి. దీపావళి నుంచి ఏపీలో ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో ఈ పథకం విధివిధానాలకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపే అవకాశం ఉంది. అలాగే వరద ప్రభావిత ప్రాంతాల్లో రుణాల రీషెడ్యూల్ విషయంలో కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. రీషెడ్యూలులో స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజుల మినహాయింపుపై నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. చెత్తపన్ను రద్దుపైనా.. 13 మున్సిపాలిటీలలో 190 పోస్టుల భర్తీపైనా మంత్రివర్గం చర్చించే అవకాశం ఉంది.మరోవైపు దేవాలయాల్లో పాలకమండళ్ల నియామకంపైనా ఏపీ కేబినెట్ చర్చించే అవకాశం ఉంది. పాలకమండళ్లలో సభ్యుల సంఖ్యను 15 నుంచి 17 పెంచాలని, ఇద్దరు బ్రాహ్మణులను సభ్యులుగా తీసుకోవాలనే ప్రతిపాదనలు ఉన్నాయి. దీనిపై మంత్రివర్గం నిర్ణయం తీసుకోనుంది. ఇక స్వర్ణకారుల సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ ఏర్పాటుపైనా కేబినెట్ చర్చించనుంది. ఇక మహిళలపై అఘాయిత్యాలను కట్టడి చేసేందుకు.. మహిళలపై దాడులకు పాల్పడేవారికి త్వరగా శిక్షలు పడేలా ఈ కేసుల కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటుపైనా ఏపీ మంత్రివర్గం నిర్ణయం తీసుకోనుంది. ఇక అన్నింటి కంటే ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్త రూపొందించిన పాలసీలను మంత్రివర్గ భేటీలో చర్చించనున్నారు. నూతన పారిశ్రామిక విధానంపై మంత్రులతో సీఎం చంద్రబాబు నాయుడు చర్చించనున్నారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా, పెట్టుబడులను ఆకర్షించేందుకు ఇండస్ట్రియల్ పాలసీ రూపొందించారు. మొత్తం 10 శాఖల్లో నూతన పాలసీలను సిద్ధం చేశారు. అయితే బుధవారం నాటి మంత్రి వర్గ సమావేశంలో ఆరు పాలసీలను చర్చించనున్నట్లు తెలిసింది. పారిశ్రామిక అభివృద్ధి, ఎంఎస్ఎంఈ, ఎలక్ట్రానిక్స్, క్లీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రైవేట్ పారిశ్రామిక పార్కులకు సంబంధించిన పాలసీలపై మంత్రివర్గం చర్చించనుంది. ఎక్కువ ఉద్యోగాలు కల్పించే సంస్థలకు ప్రోత్సాహకాలపైనా మంత్రివర్గంలో చర్చించనున్నారు. మరి ఎలాంటి నిర్ణయాలు ఉంటాయో చూడాలి.

# ఏపీజే అబ్దుల్ కలాం కు జయంతి శుభాకాంక్షలు

**– డా" గుదే రాజారావు**



**జనం రిపోర్టర్ – బాపట్ల :–** డాక్టర్ గుదే రాజారావు మాట్లాడుతూ ఒక సామాన్య కుటుంబంలో జన్మించి. అత్యున్నత శిఖరాలను అధిరోహించిన మహనీయుడు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం. ఆయన జీవితం నేటి నవతరానికి స్ఫూర్తిగా నిలుస్తుంది. భారత రక్షణ వ్యవస్థ తన కాళ్లపై తాను నిలబడటానికి ఆయన చేసిన కృషి అమూల్యం. ముఖ్యంగా క్షిపణులు తయారు చేయడంలో సొంత టెక్నాలజీని అభివృద్ధి చేసి మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా ఆయన పేరు దంచినారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా ఆ మహనీయుడు విగ్రహానికి పూలమాలతో నివాళు లర్పిస్తూ ఈ కార్యక్రమంలో దళిత బహుజన ఐక్యవేదిక కన్వీనర్ తురిమెళ్ళ అమ్మేశ్వరరావు. వి సి కె పార్టీ జిల్లా అధ్యక్షులు రేకుల గడ్డ చంద్రశేఖర రావు, బడుగు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.


# ఆరోగ్యం నయం పట్ల పేదల పెన్నిధి: డాక్టర్ జనార్దన్ రావు



**కుతుబుల్లాపూర్, 15అక్టోబర్ ( జనం న్యూస్ ప్రతినిధి)** కుతుబుల్లాపూర్ నియోజక వర్గంలో గాజులరామారం రోడ మేస్త్రి నగర్ లో డాక్టర్ జనార్దన్ రావు శివ హాస్పిటల్లో పేషంట్ల రద్దీగా రోజురోజు కొనసాగుతుంది. పేషంట్లను నిలదీయగా మాకు పెద్ద హాస్పిటల్ వెళితే వేలు వేలు ఖర్చు పెట్టుకుంటేఆరోగ్యం నయం కావడం లేదు,ఈ చిన్న శివా హాస్పిటల్ లోఅతి తక్కువ ఖర్చుతో ఆరోగ్యం కుదుటపడుతుంది,దీనిపట్ల డాక్టర్ జనార్దన్ రావుని అడగగా నేను నాది నిరుపేద కుటుంబం నేను మహారాష్ట్ర నుంచి వచ్చాను, చదివింది నిజాం కాలేజ్ పియుసి,ఎంబిబిఎస్ చేసింది ఉస్మానియా మెడికల్ కాలేజ్, డిగ్రీ చదివిందిఉస్మానియా యూనివర్సిటీ,నేను ఈ చిన్న స్థాయి నుంచి వచ్చినా, అందుకే నిరుపేదలకు తక్కువ ఖర్చుతోనే రోగాన్ని నయం చేయడంజరుగుతుంది, పేషెంట్లను ఒక్కొక్కరు 30 నుంచి 35 సంవత్సరాలు నుండి వస్తున్నాము అన్నారు, పేషంట్ల యొక్క తరతరాల నుండి ఇప్పటివరకు వస్తున్నారు, తక్కువ ఖర్చుతో రోగాన్ని నయం చేయడంలో దిట్టగా డాక్టర్ జనార్దన్ రావు. వీరికి పెద్ద హాస్పిటల్ నిర్మించడానికి అందరి సహకారం కావాలని కోరారు.

# డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఘన నివాళి

**– తెన్నేటి కృష్ణ ప్రసాద్**



**జనం రిపోర్టర్ – బాపట్ల :–** ఈరోజు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా బాపట్ల పట్టణంలో మున్సిపాల్ ఆఫీస్ దగ్గర ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన లిలోక్ సభ ప్యానెల్ స్పీకర్ మరియు బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పఠాన్ రాజేష్, డి.రామ్మోహన్, నక్క ప్రకాష్ రావు, గవిని ప్రసాద్, కె. ఏడుకొండలు, కొక్కిరాల రాజేంద్ర , సిరాజ్, జనసేన పార్టీ బాపట్ల నాయకులు కామిశెట్టి సాయిబాబు, అబ్దుల్ కలాం అభిమానులు, తెలుగుదేశం, జనసేన మరియు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విలువలకు నిలువెత్తు రూపం కలాం



**జనం రిపోర్టర్ – బాపట్ల :–**దేశ రక్షణ రంగ సార్వభౌమత్వ సాధనలో మాజీ రాష్ట్రపతి ఏ పి జె అబ్దుల్ కలాం పాత్ర అద్వితీయమైనది. క్షిపణి శాస్త్రవేత్తగా దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానమైనవి. రాష్ట్రపతిగా ఆయన నెలకొల్పిన సంప్రదాయాలు అనన్య సామాన్యమైనవి. నీతి, నిజాయితీ, నిరాడంబరత, నిస్వార్ధపరత్వం వంటి విలువలకు ఆయన పట్టం కట్టారు. యువతకు ఆయన చూపిన మార్గదర్శకత్వం అద్భుతమైనది. వారిని ఆదర్శంగా తీసుకొని దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలి. కలాం 93వ జయంతి సందర్భంగా మంగళవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో మండల కార్యాలయం వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో, ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు,న్యాయవాది జమృద్ బాషా, ఉపాద్యాయులు మాణిక్య రావు,జాన్ వెస్లీ, లలిత,పద్మజ, శేషాద్రి నాయుడు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ దేవాలయాలపై దాడిని నిరసిస్తూ ఆత్మకూరులో బిజెపి రాస్తారోకో



**అమరచింత వనపర్తి జిల్లా అక్టోబర్15 జనం రిపోర్టర్** హైదారాబాద్ లోని హిందూ దేవాలయాలపై జరిగిన దుండగుల దాడిని ఖండిస్తూ ఆత్మకూర్ రూరల్ అర్బన్ శాఖ ఆధ్వర్యంలో ఆత్మకూర్ గాంధీ చౌరస్తాలో రాస్తారోకో చేపట్టారు. దుండగులు దిష్టి బొమ్మను దహనం చేయటం జరిగింది. అనంతరం హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా దేవతల విగ్రహాలను ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి గారు, మనోహర్ గౌడ్, బూజు భీమ్ రెడ్డి హిందువాహిని వనపర్తి జిల్లా సంపర్క్ ప్రముఖ్ అశోక్ నంద, , తమ్మలి విజయ్ గారు మండ్ల సూరి మండల ఓబీసీ నాయకులు అశోక్ భూపాల్ యాదవ్, బోరెల్లి రామ్, జూరాల రాజు సమ్మద్, ఆంజనేయులు, , తిమ్మప్ప, కస్తూరి లక్ష్మి నారాయణ, శ్యామ్, చందు రామకృష్ణారెడ్డి, చెంద్యాల శివరాములు, నీలా రెడ్డి మరియు హిందూ బంధువులు పాల్గొన్నారు.

# పొన్నూరులో అభ్యసన వైకల్యం పై అవగాహన ర్యాలీ..

**పొన్నూరు అక్టోబర్ 15. జనం రిపోర్టర్:** పొన్నూరు పట్టణం లోని భవిత కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం అభ్యసన వైకల్యం పై అవగాహన ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో మండల విద్యాశాఖ అధికారులు ఎవీహెచ్ ప్రసాద్, శ్రీనివాసరెడ్డి పాల్గొని చిన్నారులు చదువులు వెనుకబాటుతనం,అభ్యసన వైకల్యం పై అవగాహన కల్పించారు. అభ్యసన వైకల్యం ని అధికమిద్దాం, చదవంటే భయపడవద్దు అని విద్యార్థులు నినాదాలు చేశారు. ఉపాధ్యాయులు బి విజయ కుమారి, ఫిజియోథెరపీ డాక్టర్ ప్రియదర్శిని పాల్గొన్నారు.




# వరి కొనుగోలు లో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై రైతులతో వ్యవసాయ అధికారి సమావేశం



**అమరచింత వనపర్తి జిల్లా అక్టోబర్ 15 జనం రిపోర్టర్** త్వరలో ప్రారంభమయ్యే వరి కొనుగోలు పై రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అమరచింత మండల వ్యవసాయ అధికారి ఏవో అరవింద్ మండలంలోని ఈర్లదిన్నె గ్రామంలో మంగళవారం రైతులతో సమావేశమయ్యారు. గ్రామ పంచాయతీ దగ్గర రైతుల సమావేశంలో త్వరలో ఏర్పాటు చేయబోయే వరి కొనుగోలులో తీసుకోవలసిన జాగ్రత్తలు ఆయన రైతులకు పలు సూచనలు సలహాలు చెప్పారు. సన్న రకాలు ధాన్యం కొనుగోలు సెంటర్లకు తెచ్చే ముందు వరి ధాన్యాన్ని ఆరబెట్టాలని అలాగే రాళ్లు తాలు, కొట్టుకుపోయే విధంగా హార్వెస్టర్ కు గాలి ఎక్కువగా పెట్టాలని సూచించారు. రుణమాఫీ పైన రైతులకు ఉన్నటువంటి సమస్యలు, ప్రస్తుత వరి పంటపై ఆశించినటువంటి సుడిదోమ, బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు , పొట్ట కుళ్ళు తెగులు మొదలైన వాటి మీద నివారణ చర్యల గురించి రైతులకు వివరించారు. అదేవిధంగా వచ్చే యాసంగి నారుమళ్ళలో తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రస్తుత పత్తి పంట కోత తర్వాత మినుము పంట సాగు చేయడంలో మెలకువలు , పిఎం కిసాన్ పథకం పై ఉండే సందేహాలను రైతులతో చర్చించి నివృత్తి చేశారు. అనంతరం ఎరువుల డీలర్ల షాపులను తనిఖీ చేశారు షాపుల్లో స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని డీలర్ షాపు యజమానులను ఆదేశించారు.

# కేటీఆర్‌పై మహిళ ఫిర్యాదు

తెలంగాణలో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. రాజకీయ నేతలపై అటు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదవుతూ.. న్యాయస్థానాల్లో పరువు నష్టం దావాలు దాఖలవుతూ.. యమా రంజుగా మారుతున్నాయి. ఇప్పటికే మంత్రి కొండా సురేఖ చేసిన ఆరోపణల వ్యవహారం కోర్టుకు చేరగా.. టాలీవుడ్ కథానాయకుడు అక్కినేని నాగార్జునతో పాటు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్.. ఆమెపై పరువునష్టం దావా వేశారు. ఈ వ్యవహారం ఇప్పటికే తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారగా.. ఇప్పుడు మరో అంశం తెరపైకి వచ్చింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్?పై కేసు నమోదైంది. ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేటీఆర్ మీద కేసు నమోదు చేశారు. అయితే.. తెలంగాణలో రేవంత్ రెడ్డి సర్కార్ చేపడుతోన్న మూసీ ప్రక్షాళన ప్రాజెక్టులో లక్షన్నర కోట్ల కుంభకోణం ఉందని.. అందులో రూ.25 వేల కోట్లు ఢిల్లీకి పంపుతున్నారంటూ.. కేటీఆర్ పదే పదే ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఈ ఆరోపణలపై కాంగ్రెస్ మహిళా నాయకురాలు ఆత్రం సుగుణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గం ఉట్నూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. మురికి కూపంలో కూరుకుపోయిన మూసీ నదిని ప్రక్షాళన చేసి సుందరీకరించి.. హైదరాబాద్‌కు మరింత వన్నె తెస్తామంటూ రేవంత్ రెడ్డి సర్కార్ చెప్తున్న విషయం తెలిసిందే. ఈ మూసీ ప్రక్షాళన ప్రాజెక్టు కోసం లక్షన్నర కోట్లు ఖర్చుపెట్టనున్నట్టు గతంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రకటించింది. అయితే.. ఇదే విషయాన్ని మాజీ మంత్రి కేటీఆర్ పదే పదే ప్రస్తావిస్తూ.. ఇందులో భారీ స్కాం ఉందంటూ ఆరోపిస్తూ వస్తున్నారు. ఇదిలా ఉంటే.. మూసీ ప్రాజెక్టును.. పరివాహక ప్రాంతాల్లోని నిర్వసితులంతా వ్యతిరేకిస్తున్నారు. తమ ఇండ్లను కూల్చేసి చేసే అభివృద్ధి మాకు అవసరం లేదంటూ ఆందోళన చేస్తున్నారు. అయితే.. మూసీ నిర్వాసితులకు అండగా ప్రతిపక్ష పార్టీ అయిన బీఆర్ఎస్ గళం వినిపిస్తోంది. ఘాటైన విమర్శలు గుప్పిస్తోంది. ఇదంతా ఇలా నడుస్తుంటే.. ప్రభుత్వం మాత్రం మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని.. ప్రతి నిర్వాసితునికి న్యాయం చేస్తామంటూ బుజ్జగించే ప్రయత్నాలు చేస్తోంది. ఇందుకోసం ప్రత్యేక కమిటీ కూడా వేశారు సీఎం రేవంత్ రెడ్డి. ఈ క్రమంలోనే.. ప్రభుత్వాన్ని తన విమర్శలతో ఉక్కిరి బిక్కిరి చేస్తున్న కేటీఆర్ మీద ఇప్పుడు కేసు నమోదవటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

# రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ అన్న ఆదేశాల మేరకు, కార్మికుల మధ్య ఐక్యత కోసమే బడా ఖానా కార్యక్రమం...



**రామగుండం:జనం రిపోర్టర్ రామగుండం:అక్టోబర్ 15.** ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ చొరవతో ప్రతి గని పై బడా ఖానా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ నాయకులు నగర మేయర్ అనిల్ కుమార్, టి పి సి సి సెక్రటరీ పెద్దెల్లి ప్రకాష్ పేర్కొన్నారు. ఈ మేరకు రామగుండం సింగరేణి సంస్థ ఓసిపి –5, లో జరిగిన బడా ఖానా కార్యక్రమం అనంతరం నాయకులు మాట్లాడుతూ ,ఈ ప్రాంత అభివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ సుమారు 400 కోట్ల నిధులు తెప్పించారని అన్నారు. గత ప్రభుత్వం సిరిసిల్ల, గజ్వేల్, సిద్దిపేటకు నిధులను ఇచ్చేవారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఈ ప్రాంత అభివృద్ధిని మరిచారని అన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యే చొరవతో సింగరేణి కార్మికుల నివాసాలకు మంచినీరు అందించడంతోపాటు 20 కోట్లతో ఫిల్టర్ బెడ్ నిర్మిస్తున్నామన్నారు. అదేవిధంగా సింగరేణి సంస్థ సీఎండీ బలరాం తో మాట్లాడి కార్మికుల నివాసాల మధ్య రోడ్లను వేసే కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. రామగుండానికి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని, సింగరేణిని కాపాడుకుంటే భవిష్యత్తులో ఇక్కడున్న యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయని, ఇదే క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు వాళ్ళ బాబును ఒప్పించి సింగరేణి కార్మికులకు లాభాలలో వాటా ఇప్పించారన్నారు. అదేవిధంగా మిగులు లాభాల తో ఈ ప్రాంతంలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉందని, ప్రధానంగా ఇక్కడున్న పరిశ్రమల్లో స్థానికులకే ఉపాధి కల్పించే విధంగా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారన్నారు. ఇదే క్రమంలో ఇటీవల పీసీ పటేల్ కంపెనీలో స్థానికేతరులను పంపించివేసి స్థానికులకు అవకాశం కల్పించామన్నారు. అదేవిధంగా ఎరువుల కర్మాగారం, ఎన్టీపీసీ వంటి పరిశ్రమలలో కూడా స్థానికులకు ఉపాధి కల్పించే విధంగా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం కార్మికులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో, ఆర్ జీవన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ , పర్సనల్ ఆఫీసర్ చంద్రశేఖర్, అనిల్ గాబాలె, వీరారెడ్డి, కుంట సదానందం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# శరత్ బాబుని వెంటనే సస్పెండ్ చేయాలి

**– పేదోడికి ఒక లెక్క**
**– ధనవంతుడికి మరో లెక్క**
**– పేదవాడు అంటే అలుసు ధనవంతుడు అంటే భయం డబ్బుతో కొడతాడేమోననిలి**
**– గుదే రాజ రావు**




**జనం రిపోర్టర్ – బాపట్ల :–** బాపట్ల మండలం పరిధిలోని వెస్ట్ బాపట్ల పంచాయతీ లో ఉన్న బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ కి కొన్ని సంవత్సరాల నుండి సుమారుగా కోటి 20 లక్షల రూపాయలు పంచాయతీ కి చెల్లించకుండా కాలయాపన చేస్తుంటే దానికి మద్దతుగా మండల ఈవోపీఆర్డి పులి శరత్ బాబు వ్యవహరిస్తూ ఉండటంపై ఈరోజు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్ కి అర్జీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరావు మాట్లాడుతూ సామాన్య మానవుడు ఇంటి పన్ను 500 రూపాయలు కట్టకపోతే ఆ పేదవాడి ఇంటి చుట్టూ వందసార్లు తిరిగి పేదవాడిని ఇబ్బంది పెట్టి ఆ డబ్బులు వసూలు చేస్తారు. అయితే ఇక్కడ చట్ట వ్యతిరేకంగా ప్రభుత్వానికి చెల్లించవలసిన హౌస్ టాక్స్ ని చెల్లించకపోవడంలో ఇంజనీరింగ్ కాలేజీ యాజమాన్యానికి మద్దతుగా నిలిచిన శరత్ బాబుని వెంటనే సస్పెండ్ చేయాలని బహుజన సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ గుదే రాజారావు, దళిత బహుజన ఐక్యవేదిక కన్వీనర్ తురుమెళ్ళ అమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఎస్టేట్ ఆఫీసర్ సాంబశివరావు, ది ముమ్మాటికి, కుల వివక్షే

**– దబ్బుల కోసమే దళిత కానిస్టేబుల్,ఆర్నకొండ సదానందం,ను ఇబ్బందులకు గురి చేశారు....**






**రామగుండం:జనం రిపోర్టర్ రామగుండం:అక్టోబర్ 15.** గోదావరిఖని పట్టణంలోని,రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ముందు గల కానిస్టేబుల్ ఆర్నకొండ,సదానందం ఇంటి నిర్మాణం విషయంలో సింగరేణి ఆర్జీ,వన్ ఎస్టేట్ ఆఫీసర్ సాంబశివరావు కుల వివక్షత తోటే ఇంట్లోకి వెళ్లకుండా గోడ పెట్టించారని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఆరోపించారు. కానిస్టేబుల్ ఆర్నకొండ సదానందం ఇంటి కి వెళ్లకుండా నిర్మించిన గోడ స్థలాన్ని మంగళవారం, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు లు పరిశీలించారు.రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ముందుగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి, రాజేష్ టాకీస్ ముందుగల జై భీమ్ నగర్ వరకు ఎక్కడ ఏ ఇంటికి కూడా ఇంట్లోకి వెళ్లకుండా గోడ పెట్టించని, సింగరేణి ఎస్టేట్ ఆఫీసర్ సాంబశివరావు, కానిస్టేబుల్ ఆర్నకొండ, సదానందం ఇంటి నిర్మాణానికి అన్ని రకాల అనుమతులు ఉన్నప్పటికీ, ఎస్సీ కులం పేరుతో(మాదిగ కులం పేరుతో) దూషించడమే కాక ఇంట్లోకి వెళ్లకుండా గోడపెట్టి కుల వివక్ష చూపించారని వారు ఆరోపించారు. ఆర్నకొండ సదానందం ను, సింగరేణి ఎస్టేట్ ఆఫీసర్ సాంబశివరావు డబ్బులు అడిగితే ఇవ్వకపోవడం వల్లనే, ఇంటికి వెళ్లకుండా గోడ పెట్టించారని అన్నారు. సాంబశివరావు సింగరేణి ఆర్ జీ,వన్ ఎస్టేట్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్నప్పటి నుండి, పనిచేసిన కాలంలో జరిగిన అక్రమంగా నిర్మించిన ఇంటి నిర్మాణాల విషయంలో కొంతమంది వద్ద డబ్బులు తీసుకున్న ఆధారాలను సేకరించడం జరుగుతుందన్నారు. సాంబశివరావు చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకే కానిస్టేబుల్ ఆర్నకొండ సదానందం పై పోలీస్ స్టేషన్లో కౌంటర్ గా, తప్పుడు కేసులు పెడుతున్నారని అన్నారు. ఆర్నకొండ సదానందం పై సాంబశివరావు వ్యవహరించిన తీరును, పూర్తి నివేదికతో సింగరేణి సి అండ్ ఎం డి బలరాంని కలిసి నివేదిక అందజేస్తామన్నారు. సింగరేణి సి అండ్ ఎండి బలరాం ఇతర డైరెక్టర్ల నేతృత్వంలో సింగరేణి సంస్థ అభివృద్ధి దిశలో పరుగులు తీస్తుంటే, సాంబశివరావు లాంటి అధికారుల వల్ల, మరో కొంతమంది సింగరేణి ఎస్టేట్ అధికారులు అబాసు పాలు అవుతున్నారని అన్నారు. సింగరేణి ఆర్జీ,వన్ జిఎం లలిత్ కుమార్ తగిన చర్యలు తీసుకొని గోడను కూల్చి వేయించి, కానిస్టేబుల్ ఆర్నకొండ సదానందం కు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా సింగరేణి ఎస్టేట్ డిపార్ట్మెంట్ , సెక్యూరిటీ డిపార్ట్మెంట్లో కూడా అనేక అవకతవకలు చోటు చేసుకుంటున్నాయని ఈ విషయాలన్నిటిని నివేదిక రూపంలో సింగరేణి సి అండ్ ఎం డి దృష్టికి తీసుకువెళ్తామన్నారు. వీటిపై విజిలెన్స్ ఎంక్వైరీ చేపడితే సాంబశివరావు సింగరేణి సెక్యూరిటీ విభాగం లో పనిచేస్తున్న కొంతమంది అధికారుల బాగోతం బయట పడుతుందన్నారు .కానిస్టేబుల్ సదానందమును డబ్బులు అడిగిన కారణంగా డబ్బులు ఇవ్వకపోవడంతో కుల వివక్షతతో వ్యవహరించి ఇంట్లోకి వెళ్లకుండా గోడ పెట్టి కులవివక్ష పాటించిన సింగరేణి ఎస్టేట్ అధికారి సాంబశివరావు పై చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో సాంబశివరావు పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు కావడం జరిగిందని, తక్షణమే పోలీసులు సాంబశివరావును అరెస్టు చేయాలని విజ్ఞప్తి చేశారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన వారిలో, 32 డివిజన్ కార్పొరేటర్ అయిత శివ, మాదిగ జన చైతన్య సమితి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల రమేష్, అంబేద్కర్ సంఘం నాయకులు ఏ వెంకన్న తదితరులు ఉన్నారు.

# ఎక్సైజ్ పాలసీలో పారదర్శకతకు పాతర

- ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న మద్యం దుకాణాలను మూసి వేయటం దారుణం
- విశాఖ స్టీల్ ప్లాంట్ పై నోరెత్తని కూటమి సర్కార్
- మాజీ స్పీకర్ మరియు వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు తమ్మినేని సీతారాం



**ఆముదాలవలస,అక్టోబర్ 15 :** ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న మద్యం దుకాణాలను పక్కన పెట్టి టెండర్ల విధానంలో మద్యం దుకాణాలను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టడం కూటమి ప్రభుత్వం దగాకోరు విధానాలకు నిదర్శనమని మాజీ స్పీకర్ మరియు వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు తమినేని సీతారాం అన్నారు.మద్యం దుకాణాలను ఖరారు చేసేందుకు పది రోజుల స్వల్ప విరామం లోని లైసెన్స్ కోసం దరఖాస్తులను ఆహ్వానించడం, వెను వెంటనే ఖరారు చేయడం వెనక భారీ అవినీతి చోటుచేసుకుందని ఆరోపించారు. ప్రభుత్వ దుకాణాలను మూసివేసి ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం ద్వారా ప్రభుత్వ ఆదాయాన్ని లూటీ చేసేందుకు ప్రభుత్వ ఆలోచన దాగి ఉందన్నారు.ప్రభుత్వ నీతిమాలిన చర్య వలన 15,000 మంది ఉద్యోగులు వీధిన పడనున్నారన్నారు ఏకపక్షంగా 80% దుకాణాల లైసెన్సులు కూటమి సర్కారుకు చెందిన వ్యక్తులే దక్కించుకున్నారన్నారు. 20% లైసెన్సులు దక్కించుకున్న ఇతరులను బెదిరిస్తూ లాక్కునేందుకు తెగబడటం దారుణమన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా 45000 బెల్ట్ షాపులను రద్దు చేయడం జరిగిందన్నారు. తిరిగి వీటి పునరుద్ధరణకు ప్రభుత్వం చర్యలు చేపడుతున్న విషయం నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు.ఇదే జరిగితే గ్రామాల్లో మద్యం ఏరులై పారటం ఖాయమన్నారు. ఉచిత ఇసుక అంటూ ఎన్నికల ముందు ప్రచారం చేసి, ఇప్పుడు రెండు రోజుల స్వల్ప విరామంలోనే 108 ఇసుక రీచ్ లకు టెండర్లు ఖరారు చేశారన్నారు. రహస్యంగా ప్రభుత్వ పెద్దలకు వారికి కావలసిన వారితో టెండర్లు దాఖలు చేయించి బహిరంగ ఇసుక దోపిడీకి పాల్పడటం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్రమంగా క్షీణిస్తున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడి నాలుగు నెలలు గడుస్తున్న సూపర్ సిక్స్ అంటూ ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేకపోయారన్నారు.విద్య,వైద్య, వ్యవసాయ రంగాలను భ్రష్టు పట్టించేలా ప్రభుత్వ చర్యలు ఉన్నాయన్నారు. నిత్యవసర వస్తువులు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. నూనె, ఉల్లిపాయలు, టమోటో, కూరగాయల ధరలు సామాన్యుడికి అందుబాటులో లేవన్నారు. ఇసుక అందుబాటులో లేక భవన నిర్మాణ కార్మికులు లబోదిబోమంటున్నారన్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి అనుకూలం కాదని నిపుణులతో కూడిన కమిటీలు నివేదికలు ఇచ్చాయన్నారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నోరు ఎత్తకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని కాంక్షించి ప్రజలకు చక్కని సేవలు అందించాలని తమ్మినేని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు బద్రి రామారావు బొడ్డేపల్లి మన్మధరావు తదితరులు పాల్గొన్నారు



శ్రీదేవి శరన్నవరాత్రుల సందర్భంగా ఆముదాలవలస పాలపోలమ్మ తల్లి దేవాలయం సమీపంలో ఏర్పాటుచేసిన శ్రీ దుర్గా దేవి విగ్రహాన్ని దర్శించుకున్న మాజీ స్పీకర్ జిల్లా పార్లమెంటరీ పరిశీలకులు తమ్మినేని సీతారాం యువ నాయకుడు తమ్మినేని చిరంజీవి నాగ్ బొడ్డేపల్లి రమేష్ కుమార్ అల్లం శెట్టి ఉమామహేశ్వరరావు దుంపల శ్యామలరావు పొడుగు శ్రీను కుసుమంచి శ్యాం ప్రసాద్ పొన్నాడ చిన్నారావు దుంపల చిరంజీవి మామిడి రమేష్ చిన్నారావు విజయ్ హేమంత్ నాగరాజు తదితర వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# బాపట్ల పురపాలక సంఘం

- సమస్యలను త్వరితగతిని పరిష్కరించండి
- కమిషనర్ జి.రఘునాథ రెడ్డి



**జనం రిపోర్టర్ – బాపట్ల :-** బాపట్ల పురపాలక సంఘ కార్యాలయము నందు రెవెన్యూ మరియు ఇంజనీరింగ్ విభాగాల సిబ్బంది, సచివాలయ సిబ్బందితో మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. రెవెన్యూ విభాగం గురించి చర్చిస్తూ ఇంటి పన్నుల, ఖాళీ స్థలం పన్నులు, నీటి పన్నులు వసూళ్లు వేగవంతం చేయాలని సచివాలయ అడ్మిన్ సెక్రటరీలను ఆదేశించారు. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ల విషయమై మాట్లాడుతూ వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు, మొండి బకాయిలను త్వరితగతిన వసూలు చేయాలని ఆదేశించారు. అనంతరం ఇంజనీరింగ్ విభాగ సిబ్బందితో మాట్లాడుతూ వార్డులలో నీటి సరఫరా విధిగా జరుగుతున్నదో లేదో పర్యవేక్షించి ఏమైనా సమస్యలనుచో మున్సిపల్ ఇంజనీర్ వారికి సమాచారం ఇవ్వాలన్నారు. లీకుల విషయమై అలసత్వం వహించకూడదన్నారు. ఈ సమావేశము నందు మున్సిపల్ ఇంజనీర్ వారు, రెవెన్యూ ఆఫీసర్ వారు, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎటపాక సచివాలయానికి రెండు లక్షల రూపాయల ఖరీదైన ట్రక్ జమాల్ ఖాన్అందజేత.



**ఎటపాక.. అక్టోబర్ 15జనం రిపోర్టర్** ఎటపాక సచివాలయానికి రెండు లక్షల రూపాయల విలువ చేసే ట్రక్కును జేకే సిటీ ట్రస్ట్ చైర్మన్ మొహమ్మద్ జమాల్ ఖాన్ మంగళవారం సచివాలయ సిబ్బందికి అందజేశారు. ఇటీవల సచివాలయ పరిసర ప్రాంతాల్లో ట్రాక్టర్కు ట్రక్కు లేని కారణంగా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టడం ఇబ్బందిగా ఉందని తమ సచివాలయానికి ఒక ట్రక్కును అందజేయాలని గతంలో ఏటపాక పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు జమాల్ ఖాన్ను కోరగా తాను ట్రక్కును కొనుగోలు చేసి సచివాలయం కి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జమాల్ ఖాన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటిస్తూ పరిసరాలను ఆరోగ్యవంతంగా ఉండేలా చూసుకోవాలని కేవలం ప్రభుత్వ అధికారులు మాత్రమే కాకుండా ప్రజలు కూడా సహకరిస్తూ స్వచ్ఛభారత్ అనే మంచి కార్యక్రమానికి తన వంతు సహాయంగా ఈ ట్రక్కును అందజేయడం జరిగిందని అందరి ఆరోగ్యమే మనందరి కర్తవ్యమని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కారా వెంకటేశ్వర్లు, సచివాలయ ఈవో పద్మావతి, జెకె సిటీ సభ్యులు జావేద్, జహెూర్, రాచూరి చంద్రశేఖర్ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో విద్యారంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా భ్రష్టు పట్టించింది.

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్..!!



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15 (జనం రిపోర్టర్)** గురుకుల భవనాలకు అద్దె చెల్లిస్తలేరు. కాలేజీల యాజమాన్యాలకు ఫీజు రీయింబర్స్ మెంట్ ఇస్తలేరు. కనీసం అన్నం పెట్టలేని స్థితికి కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారింది. చదువు పక్కనపెట్టి విద్యార్థులు, కాలేజీ యాజమాన్యాలు రోడ్లపై ధర్నాలు చేసే దుస్థితి తెచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ, పీజీ ప్రైవేట్ కాలేజీలను నిరవధికంగా మూసివేయటంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లు చెల్లించకుండా పేద విద్యార్థులను చదువుకు దూరం చేస్తున్నారు. మూసీ కోసం రూ. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేసే కాంగ్రెస్ సర్కార్ దగ్గర అద్దె, ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లు ఇవ్వటానికి పైసలు లేవా? రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రి లేడు, ముఖ్యమంత్రికి విద్యారంగంలో సమస్యలను తెలుసుకునే ఓపిక లేదు.రాష్ట్రంలో విద్యార్థులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాల్సిందిపోయి. ఎంతసేపు ఢిల్లీకి మూటలు పంపించే పనిలోనే ముఖ్యమంత్రి బిజీగా ఉన్నాడు.లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో రేవంత్ రెడ్డి సర్కార్ చెలగాటమాడుతోంది. ఢిల్లీకి మూటలు పంపించటంపై ఉన్న శ్రద్ధ.. విద్యార్థులకు మేలు చేయటంలో లేదా? కాలేజీలు నిరవధికంగా బంద్ చేస్తామని హెచ్చరించినా, సర్కారుకు చీమ కుట్టినట్లైనా లేదా? వెంటనే రీయింబర్స్మెంట్ బకాయిలు, స్కాలర్షిప్లు చెల్లించాలి. విద్యార్థులకు అన్యాయం చేస్తామంటే ఊరుకోమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్అన్నారు.

# తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డిని కలిసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు




**భద్రాచలం అక్టోబర్ 15జనం రిపోర్టర్** చీఫ్ మినిస్టర్స్ కప్ 20 24 కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు క్రాస్ రోడ్ దగ్గర ఉన్నటువంటి సెంట్రల్ పార్క్ వద్ద నుంచి ప్రకాశం స్టేడియం వరకు జరిగిన టార్చ్ రిలే ప్రోగ్రాంకు ముఖ్యఅతిథిగా విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి , జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి, మరియు సభ్యులుఈ కార్యక్రమంలో పాల్గొని శివసేన రెడ్డి తో మాట్లాడడం జరిగింది. అట్లానే టార్చ్ రిలే ప్రోగ్రాం లో జితేష్ వి పాటిల్ ని, జిల్లా ఎస్పీ ఐపీఎస్ రోహిత్ రాజు ని కలసి ఈ సందర్భంగా ముచ్చటించడం జరిగింది. ఈ సందర్భంగా స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో మత్తు పానీయాలు డ్రగ్స్ ఇటువంటి వాటికి యువత బానిసవుతున్నటువంటి క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి క్రీడా రంగాన్ని ప్రోత్సహించినట్లయితే యువత చెడు మార్గం నుంచి క్రీడల ద్వారా ఫిట్నెస్ మరియు క్రీడా పరంగా ముందుకెళ్లే అవకాశం ఉంటుందని భావించి సీఎం కప్ 20 24 ను ప్రారంభించడం జరిగిందనితెలిపారు.

# నివాసాల మధ్య మద్యం దుకాణాలు వద్దు

మొగల్తూరు, అక్టోబరు 15 జనం రిపోర్టర్:నివాసాల మధ్య మద్యం దుకాణాలు ఏరాకొట్లు చేయడానికి వీలులేదంటూ మంగళవారం మొగ ల్తూరులో గ్రామస్థులు ఆందోళన నిర్వహించారు. మొగల్తూరు శ్రీదేవి జానకి దియేటర్ సమీపంలో గత ప్రభుత్వంలో ప్రభుత్వ మద్యం ఉండేదని ఈదుకాణంతో ఈ ప్రాంత వాసులంతా తీవ్ర ఇబ్బందులు పడ్డా మని ఆసమయంలో నాటి పోలీసు అధికారులు తమ సమస్యను పట్టించుకోలేదన్నారు. తిరిగి కూటమి ప్రభుత్వం మంజూరు చేసిన మద్యం రాత్రి వరకూ ఆ ప్రాంత మహిళలు, గ్రామస్థులు ఏర్పాటు చేసే మద్యం దుకాణం వద్ద మద్యం దుకాణం వద్దు అంటూ బైటాయించారు. ఇక్కడ మద్యం దుకాణంతో పాటు మందు బాబులు తాగేందుకు కూడా ఏర్పాట్లు చేస్తున్నారని దీంతో తామంతా మద్యం దుకాణం ఏర్పాటు చేయరాదంటూ ఆప్రాంత వాసులు కదలి యుగంధర్, జరుగు నాయుడు, బండి సంపత్ కుమార్, కదలి కిరణ్ కుమర్ తో పాటు ఆప్రాంత మహిళలు కదలి దేవి, నాగమణి, భవానీలు ఆందోళనలో పాల్గొన్నారు. ఆప్రాంత వాసుల ఆందోళనను గుర్తించిన మద్యం దుకాణ యాజమాన్యం స్థానిక పాత స్టేట్ బ్యాంకు కార్యాలయం వద్ద మద్యం దుకాణం ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించడంతో ఆవీధి నివాసితులు ప్రత్యేక ఫ్లెక్సీలు పెట్టి మావీధిలో మద్యం దుకాణం వద్దని తమ నివాసాలతో పాటు గ్రామ దేవత ఆలయం ఈప్రాంతంలో ఉండటంతో మద్యం దుకాణం పెడితే ఇబ్బందులు తప్పవని తమ వీధిలో మద్యం దుకాణం పెడితే ఎంతటి పోరాటానికైనా సిద్ధమని ఆప్రాంత వాసులు హెచ్చరించారు. అలాగే మొగల్తూరు వెంప రోడ్డులో బస్ స్టాండ్ సమీపంలో గల ఒక కాంప్లెక్స్లో మద్యం దుకాణం ఏర్పాటు చేయవద్దంటూ జిల్లా అధికారులకు ఫిర్యాదులు చేశారు.



# కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం: ఎమ్మెల్యే ధూళిపాళ్ల.



**పొన్నూరు అక్టోబర్ 15. జనం రిపోర్టర్:** గుంటూరు జిల్లా చేబ్రోలు మండలంలోని శుద్ధపల్లి,వేజెండ్ల, శలపాడు పలు గ్రామాలలో మంగళవారం పల్లె పండుగ కార్యక్రమంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తో పాటు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, సబ్ కలెక్టర్ సంజనాసింహ పాల్గొన్నారు.ఆయా గ్రామాలలో రూ 44 లక్షల తో సిసి రోడ్ల నిర్మాణానికి వారు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పల్లె పండుగ ప్రాధాన్యతను కలెక్టర్ నాగలక్ష్మి వివరించారు. కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త వడ్రాణం మార్కండేయ బాబు, డ్వామా పిడి శంకర్ ,చేబ్రోలు మండలం పార్టీ అధ్యక్షుడు మైలా వెంకటరామరాజు, మండల జనసేన అధ్యక్షుడు చందు శ్రీరాములు కూటమి శ్రేణులు, అధికారులు పాల్గొన్నారు.

# రామగుండం అడవి పరిరక్షణ వేదిక తీవ్రంగా ఖండిస్తున్న జేఏసీ... గీత..!!

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి పూడూరు అక్టోబర్ 15( జనం రిపోర్టర్)** వికారాబాద్ జిల్లా పూడూర్ మండలం దామగుండం అడవి పరిరక్షణ వేదిక జేఏసీ తీవ్రంగా ఖండిస్తుందని పరిగి, వికారాబాద్, తాండూర్, కొడంగల్ లో వివిధ ప్రజాసంఘాల నాయకులను అర్ధరాత్రి నుండి అరెస్టు చేయడం ప్రజాస్వామికమైన చర్య అని దామగుండం అడవి పరిరక్షణ వేదిక (సేవ్ దామగుండం జేఏసీ) తీవ్రంగా ఖండిస్తుంది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు గీత, కానోజు వెంకటేశ్వర్లు, మహిపాల్ , ఆనంద్, అశోక్, మాజీ సర్పంచ్ పూడూరు లక్ష్మయ్య, మహేందర్, మల్లేష్, సతీష్, శ్రీనివాస్ నాయక్ ,మల్కయ్య, నర్సింలు, రాములు, నవీన్ వివిధ సంఘాల నాయకులు పార్టీల నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకులను నొక్కేస్తూ ప్రజలకు సమాధానం చెప్పకుండా జిల్లా నాయకత్వాన్ని నిర్బంధించి బిజెపి కాంగ్రెస్ ఒంటరి పోకడలు సరైనవి కావు నేవీకి ప్రజలు వ్యతిరేకం కాదు కానీ దేశం కోసం అడవులను కూడా కాపాడుకోవాలని భవిష్యత్ తరాలకు దృష్టిలో పెట్టుకొని రాడార్ స్టేషన్ ను వేరే చోటికి మార్చాలని అన్నారు. భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని హైదరాబాదులో నిర్దాక్షిణ్యంగా కూల్చివేతలు చేస్తున్న ప్రభుత్వం దామగుండం అడవిని కాపాడే విషయంలో దేశ భవిష్యత్తు కనిపించట్లేదా ఉన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం మరోసారి పునర్ ఆలోచన చేసి రాడార్ స్టేషను ఎడారి ప్రాంతాలకు తరలించి అడవిని కాపాడాలని అన్నారు.




# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి దసరా శుభాకాంక్షలు తెలిపిన వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ దంపతులు..!!



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15 (జనం రిపోర్టర్)** వికారాబాద్ జిల్లా, పూడూరు మండలం, దామగుండంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న (వి.ఎల్.ఎఫ్) నేవీ రాడార్ స్టేషన్ ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేయడానికి జిల్లాకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి మరియు వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్లి గారి సమక్షంలో కలిసి... సీఎం కి దసరా శుభాకాంక్షలు తెలిపిన వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ దంపతులు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చైర్ పర్సన్ దంపతులను ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు ఉన్నారు.




## వికారాబాద్ జిల్లా దామగుండం శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హవనం పలికిన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి పూడూర్ అక్టోబర్ 15 (జనం రిపోర్టర్) పూడూర్ మండలం దామగుండంలో నూతనంగా ఏర్పాటు చేసే నేవీ రాడార్? ప్రాజెక్టు పనులకు ఈరోజు శంకుస్థాపన చేసిన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్? నాథ్? సింగ్?. హాజరైన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ , శాసనమండలి చీఫ్ విప్ శ్రీ పట్నం మహేందర్ రెడ్డి, రాష్ట్ర అటవీశాఖ మంత్రి కొండా సురేఖ , ఎంపీ లు కొండా విశ్వేశ్వరరెడ్డి, డికే అరుణ, శాసనసభ్యులు రాంమోహన్ రెడ్డి, కాలే యాదయ్య, బి మనోహర్ రెడ్డి, నేవీ ఉన్నతాధికారులు, జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు. ముందుగా హైదరాబాద్ నుండి రోడ్డు మార్గం ద్వారా దామగుండం శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖులకు జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో కలిసి స్వాగతం పలికిన స్పీకర్ ప్రసాద్ కుమార్. జిల్లాకు విచ్చేసిన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాద్ సింగ్, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి ను సభా వేదికపై శాలువాతో సన్మానించిన సభాపతి ప్రసాద్ కుమార్. ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ కి మెమొంటో బహుకరించిన నేవీ అధికారులు.కార్యక్రమం అనంతరం వికారాబాద్ కలెక్టరేట్ లోని హెలిప్యాడ్ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి హెలికాప్టర్ లో హైదరాబాద్ బయలుదేరిన అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్.




## నిడుబ్రోలు రైల్వే స్టేషన్ లో మౌలిక వసతులు కరువు




పొన్నూరు అక్టోబర్ 15. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలో ఉన్న నిడుబ్రోలు రైల్వేస్టేషన్లో మౌలిక వసతులు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. నిత్యం వందలాదిమంది ప్రయాణికులు నిడుబ్రోలు రైల్వే స్టేషన్ నుంచి వివిధ ప్రాంతాలకు ప్రయాణిస్తూ ఉంటారు. ప్రభుత్వం ఈ ఏడాది పలు ఎక్స్ప్రెస్ రైళ్లను కూడా ఈ స్టేషన్లో నిలుపుదల చేస్తుంది. "అన్ని బాగున్నా అల్లుడి నోట్లో శని "అన్న చందనంగా రైల్వే స్టేషన్ లో లైట్లు వెలగక, ఫ్యాన్లు తిరగక, త్రాగునీరు రాక రాత్రి వేళల్లో ప్రయాణించే ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యంగా మారింది. రాత్రివేళ ప్రయాణించే వారికి ఫ్యాన్ లేక మరి ముఖ్యంగా చిన్నపిల్లలు దోమలధాటికి అల్లాడుతున్నారని ప్రయాణికులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. లైట్లు వెలగక స్టేషన్ చీకటమయంగా మారటం వలన ప్రయాణికులకు దొంగల భయం వెంటాడుతుంది. జరగరాని అగాయిత్యం జరిగితే మా బ్రతుకులు ఏమిటి? అని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. రైల్వే స్టేషన్ ప్రాంతాలలో ఇప్పటికే గంజాయి బ్యాచ్ ఉండటం గమనార్హం. రైల్వే శాఖ అధికారులతో పాటు స్థానిక అధికారులు కూడా ఈ సమస్యలపై దృష్టి సారించి ప్రయాణికులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

## పెద్దపల్లి జిల్లా డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు గా మాతంగి శివరాజ్ నియామకం....



రామగుండం:జనం రిపోర్టర్ ంరామగుండం:అక్టోబర్ 15.మంగళవారం పెద్దపల్లి జిల్లా డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కార్యాలయంలో అత్యవసర సమావేశం, అనంతరం భారతదేశంలో ఉన్న చిన్న పెద్ద పత్రికలలో మీడియాలలో పనిచేసే వర్కింగ్ జర్నలిస్టులందరికీ ,అక్రిడేషన్ కార్డుతో సంబంధం లేకుండా ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు అన్ని అందేలా చూడాలని సంకల్పంతో, డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ స్థాపించిన జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు మోట పలుకుల వెంకట్ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లాలో వివిధ మండలాల్లో డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా నాయకులను, మండల నాయకుల నియామకాలు చేపట్టి డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ ను బలోపేతం చేయడానికి కృషి చేయాలని ఉద్దేశంతో, ఈరోజు పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కల్లేపల్లి కుమార్ చేతుల మీదుగా పెద్దపల్లి జిల్లా డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులుగా మాతంగి శివరాజ్ కి నియామక పత్రం అందజేయడం జరిగింది. సహకరించిన వారు జిల్లా అధ్యక్షులు కల్లేపల్లి కుమార్, ఉపాధ్యక్షులు కన్నూరి రాజు, ప్రచార కార్యదర్శి ప్రసాద్, జిల్లా కార్యదర్శి పోతుల జాన్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## భారత రత్న అబ్దుల్ కలామ్ 93 జయంతికి ఘన నివాళులర్పించిన కందుల.




పొన్నూరు అక్టోబర్ 15. జనం రిపోర్టర్:భారతరత్న, భారతదేశ మాజీ రాష్ట్రపతి అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలామ్ 93 జయంతి ని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు, అఖిల భారత గౌడ సంఘం గుంటూరు జిల్లా యువత అధ్యక్షుడు, తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నేత, పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ నేత కందుల వేణు వర్ధన్ మంగళవారం ఘనంగా నివాళులర్పించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం కందుల వేణు వర్ధన్ మాట్లాడుతూ భారతదేశ రాజకీయ చరిత్రలో ఎటువంటి రాజకీయ చరిత్ర లేకుండా రాష్ట్రపతి గా అన్ని రాజకీయ పార్టీలు బలపర్చిన మహెూన్నత వ్యక్తి అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలామ్ ఆయన సామాన్య కుటుంబంలో పుట్టి అసామాన్యలు అయ్యారు అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలామ్ క్షిపణి శాస్త్రవేత్త భారతరత్న అందుకున్న విశిష్ట వ్యక్తి అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలామ్ అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలామ్ తమిళనాడు లోని రామేశ్వరంలో జన్మించారు వీరి తల్లిదండ్రులు జైను లాబ్దీన్,ఆశియమ్మ గోప్ప సైంటిస్టు గా గోప్ప ఆదర్శ శాస్త్రవేత్త గా అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలామ్ గారు అయ్యారు. 1981న పద్మభూషణ్ 1990న పద్మవిభూషణ్ బిరుదు ఇచ్చి సత్కరించారు 1997న కలామ్ భారతదేశపు అత్యున్నత పౌర గౌరవం భారతరత్న అందుకున్నారు బొంబాయి ఇనిస్టిట్యూట్ %ు% టైక్నాలజి గౌరవ డాక్టరేట్ తో సత్కరించింది భారతదేశ 11వ రాష్ట్రపతి గా 25-07-2002న ప్రమాణ స్వీకారం చేశారు భారత దేశ రాష్ట్రపతి గా పదవి విరమణ చేసిన తరువాత కూడా దేశ సేవ కోసం నిరంతరం పాటు పడిన అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలామ్ అనీ కందుల వేణు వర్ధన్ అన్నారు.

## రైతు సేవా కేంద్రాల ఇన్చార్జ్ లకు శిక్షణ

జనం న్యూస్, నార్పల: మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రం 1లో రైతు సేవ కేంద్రాల ఇన్చార్జి లకు సిఎల్ఎస్, పిడిఎస్ఎస్ మొబైల్ అప్లికేషన్ పట్ల మంగళవారం శిక్షణ కార్యక్రమం జరిగింది. రైతు సేవ కేంద్రాల ఇన్చార్జుల పరిధిలో పంటలకు వచ్చు పురుగు, తెగుళ్లను మొబైల్ అప్లికేషన్లు ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ మద్దిలేటి, శిక్షణ కేంద్రం అధికారిని శైలజ, మండల వ్యవసాయ శాఖ అధికారి చెన్న వీరస్వామి, విస్తరణ అధికారి రాము, రైతు సేవా కేంద్రాల ఇన్చార్జులు పాల్గొన్నారు.




## అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రి కొత్తపల్లి.



మొగల్తూరు, అక్టోబరు15 జనం రిపోర్టర్: తీర ప్రాంత ప్రజల ఆరాధ్యదేవత ముత్యాలపల్లి బండి ముత్యాలమ్మ అమ్మవారిని మంగళవారం మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన ఆయనకు ఈవో ఆరుణ్ కుమార్ ఆలయ మర్యాదలతో సత్కరించి అమ్మవారి ప్రసాదాన్ని అందిం చారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ కర్రి వీరాస్వామి, దొంగ స్వామి, కొల్లాటి.నాగరాజు తదితరులున్నారు.

## గ్రామ స్వరాజ్యమే కూటమి ప్రభుత్వ ఆశయం

- సంక్రాంతి కల్లా సిసి రోడ్లు ప్రారంభం
- రూ.980 లక్షలతో 73 అభివృద్ధి పనులకు శ్రీకారం

రేపల్లె అక్టోబర్ 15 జనం రిపోర్టర్ గ్రామ స్వరాజ్యమే కూటమి ప్రభుత్వ ఆశయం అని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. పంచాయతీలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పల్లె పండుగ, పంచాయతీ వారోత్సవాల కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఈ మేరకు మండలంలోని వేజెండ్లవారిలంక , బేతపూడి గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలాభివృద్ధికి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకము క్రింద 15వ ఆర్థిక సంఘం నిధులు సుమారు రూ.4500 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్నా గ్రామాలలో అభివృద్ధి అంతంత మాత్రమే జరిగిందని అన్నారు. మహాత్మా గాంధీ కలలను సాకారం చేస్తూ గ్రామ స్వరాజ్యం, గ్రామాల అభివృద్ధితోనే సాధ్యమవుతుందని కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణతో అభివృద్ధి పనులకు నాంది పలికారని గుర్తు చేశారు. గత పాలకులు గ్రామ పరిపాలనను కుంటుపరిచారని అభివృద్ధి మరచి విపరీత దోరణలతో వ్యవహరించారని మండిపడ్డారు. గ్రామాలలో కుంటుబడిన అభివృద్ధిని ఆగస్టు 23వ తేదీన ఒకే రోజు 13,326 పంచాయతీలలో గ్రామసభలు, నిర్వహించి, గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యలను గుర్తించడం జరిగిందన్నారు. ప్రజల ద్వారా తెలుసుకున్న అభివృద్ధి పనులకు తీర్మానాలు చేయడం చరిత్రాత్మకం అన్నారు. సమస్యల పరిష్కారంలో భాగంగా పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ అభివృద్ధికి బాటలు వేస్తున్నామని చెప్పారు. 2014 - 19 మధ్య టిడిపి పాలన గ్రామాలలో 25 వేల కిలోమీటర్ల సిసి రోడ్లు వేశమని గుర్తు చేశారు. ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ, బడుగు బలహీన వర్గాలు నివసించే ప్రాంతాలలో సిసి రోడ్లు వేశామన్నారు. జగన్ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదేళ్లలో కనీసం 1000 కిలోమీటర్ల రోడ్లు కూడా వెయ్యలేదని విమర్శించారు. గత ప్రభుత్వం పంచాయతీలను నిర్వీర్యం చేసి సర్పంచులు భిక్షాటన చేసేలా చేసిందని విమర్శించారు. జగన్ పాలనలో తట్ట మట్టి కూడా వేయకుండా, పంచాయతీ నిధులను దారి మళ్లించారని ఆరోపించారు. గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని వివరించారు. రేపల్లె నుండి పల్లపట్ల మీదుగా నిజాంపట్నం వెళ్ళు ఆర్ అండ్ బి రహదారి ని కూడా వారం రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. అధికారులు నాయకులు పార్టీ శ్రేణులు సమిష్టిగా కృషిచేసి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని అన్ని పంచాయతీలలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలలో శంకుస్థాపన చేస్తున్న అభివృద్ధి పనులు అన్ని సంక్రాంతి కల్లా పూర్తి చేసి ప్రారంభోత్సవాలు జరుపుకునే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకట మురళి ఆర్డిఓ రామలక్ష్మి, వివిధ శాఖల అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## భారత నవీక దళం వి ఎల్ ఎఫ్ రాడార్ కేంద్రం ఏర్పాటుకు వికారాబాద్ జిల్లా కోడూరు ప్రాంతాన్ని యూత్మక ప్రాంతంగా ఎంచుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఅన్నారు..!!






వికారాబాద్ జిల్లా ప్రతినిధి పూడూర్. అక్టోబర్ 15 (జనం రిపోర్టర్) దేశ భద్రతకు సంబంధించిన విషయాల్లో ఎక్కడా రాజీ పడబోమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. భారత నావికాదళం వివిఎల్ఎఫ్ రాడార్ కేంద్రం ఏర్పాటుకు వికారాబాద్ జిల్లా పూడూరు మండల ప్రాంతాన్ని వ్యూహాత్మక ప్రాంతంగా ఎంచుకుందని అన్నారు. దీనిపై రాజకీయాలు చేయడం సమంజసం కాదని హితవు పలికారు. వి ఎల్ ఎఫ్ రాడార్ కేంద్రం వల్ల స్థానికులకు గానీ ఈ ప్రాంతానికి గానీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని చెప్పారు. భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి రోజున నావికా దళం నిర్మించనున్న వీఎల్ఎఫ్ రాడార్ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి , పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రాజెక్టుకు సంబంధించి పలు కీలక అంశాలను వివరించారురక్షణ శాఖకు హైదరాబాద్ మొదటి నుంచి వ్యూహాత్మక ప్రాంతంగా ఉంది. అనేక రక్షణ పరిశోధనా కేంద్రాలు ఇక్కడ ఉన్నాయి. రాజకీయాల్లో సైద్ధాంతిక వైరుధ్యాలు ఉండొచ్చు. కానీ దేశ భద్రతకు సంబంధించిన అంశాల్లో కొందరు అపోహలు సృష్టించే ప్రయత్నం చేయడం సరికాదు. అందరూ కలిసికట్టుగా పనిచేయాలి. ఈ ప్రాజెక్టు ఏర్పాటు నిర్ణయాలన్నీ గత ప్రభుత్వ హయాంలోనే జరిగాయి. రక్షణ శాఖ మంత్రి అడిగిన వెంటనే మేం కార్యాచరణను ముందుకు కొనసాగించాం. దేశంలోనే రెండో వీఎల్ఎఫ్ ఇక్కడ ఏర్పాటు చేసుకోవడం సంతోషకరం. ఈ ప్రాజెక్టు కారణంగా స్థానికులకు, పర్యావరణానికి ఎలాంటి నష్టం వాటిల్లదు. 1990 లో తమిళనాడులో ఏర్పాటు చేసిన వీఎల్ఎఫ్ వల్ల ప్రజలకు, ప్రాంతానికి ఎలాంటి ఇబ్బంది కలగలేదు. ఇక్కడ 400 ఏళ్ల నాటి రామలింగేశ్వర స్వామి ఆలయం ఉంది. మందిరానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలి. నావికా దళం ఇక్కడ ఏర్పాటు చేసే విద్యా సంస్థల అడ్మిషన్లలో స్థానికులకు మూడింట ఒకవంతు అవకాశం కల్పించాలి. ఈ ప్రాజెక్టు పూర్తి కావడానికి తెలంగాణ ప్రభుత్వం పూర్తి మద్దతునిస్తుంది. ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఈ వీఎల్ఎఫ్ ఏర్పాటుకు శంకుస్థాపన చేసుకోవడం పట్ల రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ సంతోషం వ్యక్తం చేశారు. దీని ఏర్పాటు విషయంలో ముఖ్యమంత్రి చూపిన చొరవను అభినందించారు. రక్షణ శాఖలో సమాచార వ్యవస్థను బలోపేతం చేసుకోవడానికి తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా కేంద్ర రక్షణ మంత్రి సమగ్రంగా వివరించారు. నేవీ చీఫ్ దినేష్ కుమార్ త్రిపాఠీ స్వాగతోపన్యాసం చేశారు.

## పల్లెపండుగతో గ్రామాలు మరింత అభివృద్ధి.

- ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్.



మొగల్తూరు,అక్టోబరు15 జనం రిపోర్టర్: గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి జరిగినట్టుఅని పూజ్య బాపూజీ కన్న కలలకు సాకారంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ తెలిపారు. మంగళవారం పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మోడి గ్రామంలో రూ.10లక్షలతో నిర్మించిన సీసీ రహదారి ప్రారంభం, వారతిప్ప గ్రామంలో రూ.5లక్షలు ఎంజీఎన్ఆర్ఆజిఎస్ నిధులతో నిర్మించే సీసీ రహదారికి ఆయన భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చం ద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారద్యంలో గ్రామాల అభివృద్ధికి ముందెన్నడూ లేని విధంగా రాష్ట్రంలో అన్ని పంచాయతీల్లో గ్రామ సభలు ఒకే రోజు నిర్వహించి తద్వారా వచ్చిన సమస్యల పరి ష్కారానికి పల్లెపండుగ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వాటిని పరిష్కరిస్తున్నట్టు ఆయన తెలిపారు. గత వైసిపి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని రాష్ట్రం అప్పులు మాత్రం రూ.10లక్షల కోట్లుకు తీసుకువె ళ్ళారన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మారెళ్ళ మాదవి, తిరుమణి శాంతకుమారిఏడుకొండలు, ఎంపీడీవో త్రిశూల పాణి, తహశీల్దార్ రాజ్ కిషోర్, పిఆర్ డిఈ సత్యనారాయణ, ఏఈ వెంకటేశ్వరరావు జనసేన నాయకులు కొల్లాటి గోపి,నిప్పులాంటి తారక రామారావు, మాజీ సర్పంచ్ గట్టెం.శ్రీను, కొల్లాటి బాలకృష్ణ , కొల్లాటి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశానికి స్వర్గీయ ఏపీజే అబ్దుల్ కలామ్ సేవలు మరువలేనివి వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్..!"




వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15 (జనం రిపోర్టర్) కలలు కనండి.. కన్న కలలు నెరవేర్చుకోండి అంటూ ఏపీజే అబ్దుల్ కలామ్ భారతదేశ యువత ఇచ్చిన స్ఫూర్తి అమోఘం అని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. ఈరోజు మాజీ భారత రాష్ట్రపతి, స్వర్గీయ ఏపీజే అబ్దుల్ కలామ్ జయంతి సందర్భంగా వికారాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి చైర్ పర్సన్ ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, ఇన్చార్జి కమిషనర్ రాకేష్ రెడ్డి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీజే అబ్దుల్ కలాం కు జయంతి శుభాకాంక్షలు.

రేపల్లె అక్టోబర్ 15 జనం రిపోర్టర్ ఒక సామాన్య కుటుంబంలో జన్మించి. అత్యున్నత శిఖరాలను అధిరోహించిన మహనీయుడు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంఅని ఈద్గా అధ్యక్షుడు షేక్ జమీర్ అన్నారు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జన్మదిన పుష్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కలాం జీవితం నేటి నవతరానికి స్ఫూర్తిగా నిలుస్తుంది. భారత రక్షణ వ్యవస్థ తన కాళ్లపై తాను నిలబడటానికి ఆయన చేసిన కృషి అమూల్యం. ముఖ్యంగా క్షిపునులు తయారు చేయడంలో సొంత టెక్నాలజీని అభివృద్ధి చేసి మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా ఆయన పేరు దంచినారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా ఆ మహనీయుడు విగ్రహానికి పూలమాలతో నివాళులర్పిస్తూ ఈ కార్యక్రమంలో లియాకత్ భాష కరిముల ముస్లిం నాయకులు పాల్గొన్నారు

## నేవీ రాడార్ స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమానికి హాజరవుతున్న కేంద్ర మంత్రులను ఆహ్వానిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి పూడూర్ అక్టోబర్ 15 (జనం రిపోర్టర్) నేవి రాడార్ స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైనకేంద్ర మంత్రులు రాజ్ నాథ్ సింగ్ ,కిషన్ రెడ్డి ,బండి సంజయ్ , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,స్పీకర్ గడ్డం ప్రసాద్ ,మంత్రులు కొండ సురేఖ ,ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి ,ఎంపీలు మల్లు రవి, డీకే అరుణ ,ఇతర శాసనసభ్యులు మనోహర్ రెడ్డి , రామ్మోహన్ రెడ్డి, చేవెళ్ళ శాసనసభ్యులు కాలే యాదయ్య . ప్రభుత్వ విప్ పట్నంమహేందర్ రెడ్డియువసేన పన్నాల సాయి రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుగుల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## నేవీ రాడార్ స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమానికి హాజరవుతున్న కేంద్ర మంత్రులను ఆహ్వానిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..!!



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి పూడూర్ అక్టోబర్ 15 (జనం రిపోర్టర్)** నేవీ రాడార్ స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైనకేంద్ర మంత్రులు రాజ్ నాథ్ సింగ్ ,కిషన్ రెడ్డి ,బండి సంజయ్ , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,స్పీకర్ గడ్డం ప్రసాద్ ,మంత్రులు కొండ సురేఖ ,ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి ,ఎంపీలు మల్లు రవి, డీకే అరుణ ,ఇతర శాసనసభ్యులు మనోహర్ రెడ్డి , రామ్మోహన్ రెడ్డి, చేవెళ్ల శాసనసభ్యులు కాలె యాదయ్య . ప్రభుత్వ విప్ పట్నంమహేందర్ రెడ్డియువసేన పన్నాల సాయి రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుగుల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## 40 లక్షలతో గుడి కాయలంక గ్రామ సిసి రహదారుల నిర్మాణం



**రేపల్లె అక్టోబర్ 15 జనం రిపోర్టర్** మండలంలోని గుడికాయలంక గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా 40 లక్షల రూపాయలతో సీసీ రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని ఎంపీడీవో శోభారాణి తెలిపారు మంగళవారం సిసి రహదారికి శంకుస్థాపన చేసిన అనంతరం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎంజీఎన్ఆర్ఇజిఎస్ నిధులలో మెటీరియల్ కాంపౌండ్ ద్వారా వచ్చిన 40 లక్షల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయడంతో రహదారుల నిర్మాణం జరుగుతుందని ఆమె తెలియజేశారు గ్రామాల్లో పండుగ వాతావరణం లో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి అన్నారు స్థానిక నాయకులు అధికారులు స్పందించి గ్రామాభివృద్ధికి ఎంజిఎన్ఆర్ జిఎస్ పనులు ఎంత ఎక్కువగా చేసుకుంటే అంత ఎక్కువ మెటీరియల్ కాంపౌండ్ వస్తుందని దాని ద్వారా గ్రామాలను అభివృద్ధి చేసుకోవచ్చన్నారు గ్రామాల అభివృద్ధికి స్థానిక నాయకులు ముందుకు వచ్చి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఏఈ చక్రవర్తి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పల్లె పండుగలతో గ్రామాల అభివృద్ధి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**జనం రిపోర్టర్ కోయిలగూడెం** ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలంలో 6 కోట్ల రూపాయల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ.రాష్ట్రవ్యాప్తంగా పల్లెపండుగ పేరుతో ఒకేసారి రికార్డు స్థాయిలో సిమెంట్ రహదారుల నిర్మాణంతో పాటు అభివృద్ధి పనుల నిర్వహణకు చర్యలు తీసుకోవడం ఓ చారిత్రక ఘట్టమని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. రహదారుల అభివృద్ధి పనులకు స్థానిక శాసనసభ్యులు చిర్రి బాలరాజు సోమవారం భూమి పూజ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో వీటిని నిర్మించనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుందన్నారు. ఈ పల్లెపండుగలో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ. 4,500 కోట్లతో 30,000 పనులను చేపట్టనుందన్నారు. రాష్ట్రంలోని 13,324 గ్రామాల్లో ఒకేసారి నిర్వహించనున్నారు, ఇది గ్రామీణ అభివృద్ధికి పెద్ద దోహదం చేసే అవకాశం ఉందన్నారు. ఈకార్యక్రమంలో %వీ=ా% చెల్లన్న దోర, ఎంపీడీఓ కిరణ్ ,ఎన్డీఏ మహాకూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన సదస్సు


**- యూటీజింగ్ ర్యాస్ డ్రైవింగ్ పాల్పడితే కఠిన చర్యలు**

**- సిఐ ఎన్ సన్యాసినాయుడు,ఎస్ఐ ఇ నరసింహ మూర్తి**



**రాజవొమ్మంగి, అక్టోబర్ 15 జనం రిపోర్టర్:** అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో స్థానిక ఎం ఆర్ ఓ ఆఫీస్ ప్రక్కన ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో రాజవొమ్మంగి సిఐ ఎన్ సన్యాసినాయుడు ఎస్ఐ ఇ నరసింహ మూర్తి గంజాయి మాదకద్రవ్యాలు నిర్మూలన చర్యల్లో భాగంగా మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు వివరాలు ఇలా ఉన్నాయి అల్లూరి సీతారామరాజు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అమిత్ బర్ధర్ ఆదేశాలు మేరకు రంపచోడవరం అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జగదీశ్ హడహళ్లి పర్యవేక్షణలో రాజవొమ్మంగి సిఐ ఎన్ సన్యాసినాయుడు,ఎస్ఐ ఇ నరసింహ మూర్తి, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులతో గంజాయి,మాదకద్రవ్యాలు,మత్తు పదార్థాలు నిర్మూలన పై సిఐ మాట్లాడుతూ విద్యార్థులు ఎవరూ కూడా గంజాయి సేవించడం గానీ,రవాణా చేయడం గానీ,గంజాయి పండించడం గానీ చేయరాదని హెచ్చరించారు వీటి వల్ల కలిగే అనార్థాలు దుష్పరిణామాలుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు గంజాయికి సంబంధించిన ఎటువంటి సమాచారం తెలిసిన టోల్ ఫ్రీ నెంబర్ 9381123100 కు మరియు రాజవొమ్మంగి సిఐ 9440900764,ఎస్ఐ 9440900765 నెంబర్లకు సమాచారం అందించాలని తెలియజేశారు కాలేజీలో యూటీజింగ్ కు పాల్పడిన, విద్యార్థులు వాహనాలపై ర్యాస్ డ్రైవింగ్ చేసిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు అనంతరం విద్యార్థులతో గంజాయి నివారణ గూర్చి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాలేజీ ఉపాధ్యాయులు,పోలీసు సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు

## బడధనాంపల్లిలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం



**రాజవొమ్మంగి, అక్టోబర్ 14 జనం రిపోర్టర్:**అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం రాజవొమ్మంగి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం పరిధిలోని బడధనాంపల్లి గ్రామంలో మంగళవారం ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం నిర్వహించారు ఈ వైద్య శిబిరంలో 62 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది మాట్లాడుతూ వ్యాధులు నిర్మూలనలో భాగంగా గోరు వెచ్చని నీరు త్రాగాలని విజ్ఞప్తి చేశారుహో సీజనల్ వ్యాధులు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రోగులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బందిహొసంపత్,బాలమ్మ,మహేశ్వరి రమాబాయ్,104డిఇఓ శ్రీనివాస్,పైలెట్ శివ కనకరాజు ఆశాలు తదితరులు పాల్గొన్నారు అలాగే బుధవారం దాకరాయి,మర్రి పాలెం గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం ఉంటుందని శ్రీనివాస్ తెలియజేశారు

## రామాంజిపురం గ్రామంలో సిసి రోడ్లు కు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

**జనం రిపోర్టర్ కొయ్యలగూడెం** ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం రామాంజిపురం మరియు సీతంపేట పంచాయతీల నందు నూతన సీసీ రోడ్ల కార్యక్రమాన్ని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పల్లె పండుగ వారోత్సవాలు సందర్భంగా భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు... అనంతరం ప్రతి మంగళ బుధవారాల్లో జరిగే పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొని, వేరుశెనగ పంట గురించి రైతులకు వివరణ తెలిపారు.. తాను ఒక రైతునని పొలం పిలుస్తుంది కార్యక్రమం గుర్తుచేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో %వీ=ా% చెల్లన్న దోర, ఎంపీడీఓ కిరణ్ గారు, %ఖూఖూ వీ% రాజు గారు మరియు మండల కూటమి అధ్యక్షులు,కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు...



## దామగుండం అటవీ ప్రాంతంలో వివిఎల్ఎఫ్ ( వెరీ లో ఫ్రీక్వెన్సీ) స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కేంద్ర నేవి కాదళ అధికారులతో కలసి క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిశీలించారు..!!

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి కలెక్టర్ కార్యాలయం అక్టోబర్ 15 (జనం రిపోర్టర)** వికారాబాద్ సమీపంలోని దామగుండం ప్రాంతంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి లు మంగళవారం నేవి రాడర్ కేంద్రంకు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టనున్నారు. ముందుగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జాతీయ భద్రత, ఇంటలిజెన్స్ సెక్యూరిటీ బృందాలతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, నావికాదళ అధికారులు సమావేశాన్ని నిర్వహించి తగు సూచనలు, సలహాలు చేశారు. శంకుస్థాపన చేపట్టే కార్య స్థలాన్ని, వికారాబాద్ కలెక్టరేట్లోని హెలిప్యాడ్ పనులను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్ , సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి లు పాల్గొన్నారు.




## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యం,

**- గ్రామ స్వరాజ్య దిశగా ప్రభుత్వ పాలన**

**- రాష్ట్ర రెవిన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపులు శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్**

**రేపల్లె అక్టోబర్ 15 జనం రిపోర్టర్** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యం, గ్రామ స్వరాజ్యం దిశగా ప్రభుత్వం పాలన సాగిస్తుందని ఏపీ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాల్లో భాగంగా రేపల్లె మండలం వేజుల్లలంక, బేతపూడి గ్రామాలలో సీసీరోడ్లు, బోర్లు వంటి తదితర అభివృద్ధి పనులకు మంత్రి సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి కలిసి మంగళవారం భూమి పూజ చేశారు. తదుపరి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వంతో మారుమూల ప్రాంతాలు సైతం స్థాయిలో అభివృద్ధిలోకి రానున్నాయని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి చెప్పారు. పల్లెలకు కావాల్సిన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. కుంటుపడిన వ్యవస్థలన్నీ అభివృద్ధిలోకి వస్తాయన్నారు. గ్రామాలలో సమస్యలన్నీ పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. గ్రామాల అభివృద్ధికి రూ.4,500 కోట్లు నిధులు వెచ్చించి 30 వేల పనులు ప్రభుత్వం చేపడుతుందన్నారు. సంక్రాంతి నాటికి పనులన్నీ పూర్తి చేయాలని లక్ష్యంతో ప్రణాళికలు రచించినట్లు వివరించారు. సర్పంచ్ లకు ఆత్మగౌరవం కల్పించాలని 15వ ఆర్థిక సంఘం నుంచి రూ.1,900 కోట్ల నిధులను గ్రామాలకు కేటాయించినట్లు చెప్పారు. రేపల్లె నియోజకవర్గంలో 73 పనులు మొదటి విడతగా ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ప్రజలంతా కలిసికట్టుగా పనిచేస్తే గ్రామ స్వరాజ్యం, పరిపాలన సులువుతోందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు కార్యరూపం దాలుస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. ఇంటింటా పండుగ జరగాలని గ్రామాల అభ్యున్నతికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజలకు మేలు చేయాలనే దృక్పథంతో ప్రజా ప్రతినిధులు, నాయకులు పనిచేస్తున్నారని తెలిపారు. నిజాంపట్నం కల్వర్టు దెబ్బతనడంతో మైనింగ్ నిధులతో నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామ పరిపాలనపై ప్రభుత్వం దృష్టి సారించిందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధులు, ఉపాధి హామీ పథకం నిధుల అనుసంధానంతో చేపడుతున్న పనులతో గ్రామాలు అభివృద్ధి జరగనున్నాయని వివరించారు. జిల్లా వ్యాప్తంగా రూ.89 కోట్ల నిధులతో పనులు జరుగుతున్నాయన్నారు. అభివృద్ధి పనులకు అధికారిక, సాంకేతిక అనుమతులు మంజూరు చేశామన్నారు. ప్రతి నియోజకవర్గానికి రూ.10 కోట్లకు పైగానే నిధులు కేటాయించామన్నారు. సిసి రోడ్డులు, డ్రైనేజీలు, బోర్లు, స్మశాన వాటికలను అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. అలాగే పశు పోషకులకు చేయూతనివ్వడానికి 775 గోకులాల షెడ్లు నిర్మిస్తున్నామని చెప్పారు. 20వ తేదీ వరకు గ్రామాలలో పండుగ వాతావరణం కల్పించడానికి పంచాయతీ వారోత్సవాలను ప్రభుత్వం నిర్వహిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమాలన్నింటిలో ప్రజా ప్రతినిధులు పాల్గొంటున్నారని, అధికారుల పర్యవేక్షణలో పనులు సాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి విజయలక్ష్మి, పి ఆర్ ఎస్ఈ హరే రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.




## జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి....



**రామగుండం:జనం రిపోర్టర్** రామగుండం:అక్టోబర్ 15. జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల నియంత్రణ చర్యలు, శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, నష్టాలపై విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను చర్చించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ. జిల్లాలో ఉన్న కస్తూర్బాగాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలోని విద్యా సంస్థలలో యాంటీడ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేయాలని, డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాలు అలవాటు ఉన్న వారిని గుర్తించి వారిని పునరావాస కేంద్రాల ద్వారా అలవాటు మాన్పించాలని అన్నారు. విద్యా సంస్థల్లో నిర్వహించే పేరెంట్, టీచర్స్ సమావేశాలలో డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలు, మత్తు పదార్థాలకు బానిసలుగా మారితే వచ్చే పరిణామాలు, బానిసత్వం నివారణకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన డి అడిక్షన్ సెంటర్ మొదలగు అంశాలను వివరించాలని కోరారు.జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.

## దేశ రక్షణలో తెలంగాణ రాష్ట్రం మరో ముందడుగు వేయబోతుంది

**- రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి..!!**






**వికారాబాద్ జిల్లా ప్రతినిధి పూడూర్ అక్టోబర్ 15( జనం రిపోర్టర్)** దేశ రక్షణ కోసం మిస్సెస్ తయారు చేసే వ్యవస్థనుండి అనేక వ్యవస్థలు హైదరాబాద్ లోనే ఉన్నాయని, అందుకు తెలంగాణ బిడ్డగా గర్వంగా ఉందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రానికి అత్యంత సమీపంలో దామగుండం ఫారెస్ట్ లో విఎల్ఎఫ్ స్టేషన్ను కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రి తోపాటు ఒకే అతిథిగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... దేశ రక్షణలో తెలంగాణ రాష్ట్రం మరో ముందడుగు వేయబోతుందని అన్నారు. వికారాబాద్ జిల్లా నుండి ముఖ్యమంత్రిగా నేను, స్పీకర్గా గడ్డం ప్రసాద్ కుమార్ ప్రతినిత్యం వహిస్తున్న ఈ ప్రాంతంలో దేశ రక్షణలో కీలకపాత్ర పోషించే వీఎల్ఎఫ్ స్టేషన్.ప్రారంభించుకోవడం గర్వకారణం అన్నారు. బిఎల్ఎఫ్ నిర్మాణాన్ని అడ్డుకోవడానికి కొన్ని రాజకీయ పార్టీలు అనవసరమైన రాధాంతం చేస్తున్నయన్నారు. దీనివల్ల వచ్చే రేడియేషన్ ప్రభావం తెలంగాణ రాష్ట్రంపై పడుతుందని, స్థానిక ప్రజలకు అనేక ఇబ్బందులు వస్తాయని అసత్య అరోపణాలు చేస్తున్నారు. ఇలాంటి విఎల్ఎఫ్ 1990 సంవత్సరంలోనే తమిళనాడులో ప్రారంభించారు. 34 సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు అక్కడ ఎలాంటి నష్టం జరగలేదు ప్రకృతి కూడా ఎక్కడ డ్యామేజ్ కాలేదు. అలాంటి రెండవ దశ ఫ్రి క్వేన్సి విఎల్ఎఫ్ వికారాబాద్ ప్రాంతానికి రావడం మన జిల్లా ప్రజలకే కాక రాష్ట్ర ప్రజలందరి అదృష్టం అన్నారు. 2011లో బి ఆర్ఎస్ పార్టీ ఉన్నప్పుడే భూ మీ బదలాయింపు జరిగిందని పేర్కొన్నారు. అప్పుడు అన్నిటికీ అంగీకరించిన వారు ఇప్పుడు ఎందుకు వ్యతిరేకిస్తున్నారు..? వివాదాలకు తెలిపేవారు దేశ రక్షణ దేశ భద్రత ఆలోచించాలని అన్నారు. దేశంఉంటేనే మనం ఉంటాం మనం ఉంటేనే మనం ప్రాంతం అభివృద్ధిజరుగుతుందని అన్నారు.


దేశ రక్షణ కోసం ఏర్పాటు చేస్తున్న ప్రాజెక్టులను కూడా రాజకీయాల కోసం వివాదం చేసే ప్రయత్నం చేసేవారికి ఈ ప్రాజెక్టులో కనువిప్పు కలగాలి అని అన్నారు. దామగుండం ఫారెస్ట్ అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు ఇవ్వడం కూడా గతం ప్రభుత్వంలోని చోటుచేసుకుంది నేను ముఖ్యమంత్రి అయిన తర్వాత నేవీ రాడర్ స్టేషన్ ప్రాజెక్టును ప్రారంభించాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ స్వయంగా కోరడంతో. అధికారులందరినీ పిరికి దేశ భద్రతకు రాజి పడకూడదని ఈ ప్రాజెక్టులకు అంగీకారం తెలిపామని అన్నారు. పర్యావరణ రక్షకులు పర్యావరణం ప్రేమికులు ఒకటి ఆలోచించాలి దేశం దేశంలోని ప్రజలు ఉంటేనే ఈ పర్యావరణం గురించి చర్చించుకో గలుగుతాం దేశ భద్రతకు ముప్పు ఏర్పడే పరిస్థితుల నుంచి కాపాడటానికి ఏర్పాటు చేస్తున్న ప్రాజెక్టులను వివాదాస్పదం చేయడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్, తెలంగాణ అసెంబ్లీస్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి కొండ సురేఖ, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఎంపీలు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, డీకే అరుణ, పరిగి స్థానిక ఎమ్మెల్యే బొంతు రామ్మోహన్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, నేవీ చీఫ్ త్రిపాటిజీ వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ, జిల్లా ఎస్పీ జిల్లా వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మక్కన వారి గూడెం మర్రిగూడెం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం

**జనం రిపోర్టర్ టి నర్సా పురం**



ఏలూరు జిల్లా టి. నరసాపురం మండలం మక్కినవారిగూడెం మర్రిగూడెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టి.నరసాపురం మండల %వీ.ూ.ా%. అధికారి ని మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం సాగులో పంటలు పండించి వాటిని వినియోగిస్తే ఆరోగ్యకరంగా ఉంటారని మండల అధికారిని అన్నారు. పంటలు పండించి వాటిని వినియోగిస్తే ఆరోగ్యకరంగా ఉంటారని అన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా తక్కువ ఖర్చుతో వ్యవసాయం సాగు చేసుకోవచ్చని అన్నారు ఎరువులు వాడకంతో పోల్చితే ఎక్కువ దిగుబడి వస్తుందని అన్నారు. మండలంలోని ప్రకృతి వ్యవసాయం ద్వారా వరి కూరగాయలు పంటలు వేయడం జరుగుతుందన్నారు మండలంలోని రైతులకు ప్రకృతి వ్యవసాయం ద్వారా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పత్తి పిండి, వేపాకు, ఆవు మూత్రం, నల్ల బెల్లం, వివిధ రకాల వాటితో పిచికారి చేసుకొని పంట పొలాలకు వినియోగించుకోవాలని సూచనలు ఇచ్చారు. రైతులకు గ్రామ సచివాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మక్కనవారిగూడెం గ్రామ జనసేన ప్రెసిడెంట్ సురేష్, సాయి చరణ్ , వైయస్సార్ నాయకులు నిరీక్షణ రావు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు,



# గర్భధారణ సమయంలో ఈ విటమిన్ లోపం ఉందా?

విటమిన్ డి మనకు, మన శరీరానికి చాలా ముఖ్యమైన విటమిన్. ఇది ఎముకలు, కండరాలతో సహా శరీరంలో అనేక విధుల్లో సహాయపడుతుంది. విటమిన్ డి చాలా ముఖ్యమైనది. అది లేకపోతే శరీరంలో కాల్షియం తగ్గిపోతుంది. అందుకే విటమిన్ డి లోపం కారణంగా ఎముకలు బలహీనంగా, సన్నగా, పెళుసుగా మారుతాయి. పిల్లలలో ఎముకలు నిరంతరం పెరుగుతుంటాయి కాబట్టి వారికి విటమిన్ డి ఎంతో అవసరం. విటమిన్ డి లోపం కారణంగా కండరాలు బలహీనపడతాయి. ఒక మహిళ గర్భవతిగా ఉన్నప్పుడు విటమిన్ డి లోపం ఉంటే దాని ప్రభావం ఎలా ఉంటుందో ఊహించండి. ఈ సమయంలో తల్లితో పాటు పిల్లలు ఎన్నో ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. మరి ఆ వివరాలేంటో నిపుణులు ఏం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. అమెరికన్ జర్నల్ ఎన్‌సీబీఐ ప్రకారం గర్భిణీలలో విటమిన్



డి లోపం ఉంటే, దానిని ప్రీక్లాంప్సియా అంటారని చెబుతున్నారు నిపుణులు. ఇది గర్భం దాల్చిన 20 వారాల తర్వాత దాని ప్రభావాన్ని చూపడం ప్రారంభిస్తుందట. అన్నింటిలో మొదటిది ఏంటంటే ఈ వ్యాధి కారణంగా మహిళల్లో రక్తపోటు పెరుగుతుందని చెబుతున్నారు. రక్తపోటు పెరుగుదల గుండెను ఎక్కువగా ప్రభావితం చేస్తుంది. మరోవైపు విటమిన్ డి లేకపోతే, కాల్షియం కూడా శరీరంలో అందుబాటులో ఉండదని చెబుతున్నారు. దాంతో కడుపులో పెరుగుతున్న పిల్లల్లో ఎముకలు సరిగ్గా పెరగవు, దీని కారణంగా అనేక రకాల ఎముకలకు సంబంధించిన వైకల్యాలు పిల్లలలో సంభవించవచ్చంటున్నారు నిపుణులు. రెండవది కాల్షియం లేకపోవడం వల్ల, కడుపులో ఉన్న బిడ్డకు కూడా అధిక BP ఉండవచ్చు. ఇది గుండె సంకోచంలో ఇబ్బందికి దారితీయవచ్చు, దీని ఫలితంగా గుండె వైఫల్యం కూడా సంభవించవచ్చని చెబుతున్నారు. అలాంటి బిడ్డ పుట్టిన తర్వాత ఈ బిడ్డ చాలా బలహీనంగా ఉండి, ఎముకలు వంకరగా ఉంటాయి. కొన్ని సందర్భాల్లో, విటమిన్ డి లోపం కూడా గర్భస్రావానికి దారితీస్తుందంటున్నారు. అందుకే మహిళలు గర్భధారణ సమయంలో విటమిన్ డి సప్లిమెంట్లను అన్ని ఖర్చులతో తీసుకోవాలంటున్నారు నిపుణులు. విటమిన్ డి కి మంచి మెడిసిన్ సూర్యరశ్మి. ఉదయం సూర్యకాంతిలో ఉంటే అది స్వయంచాలకంగా చర్మం ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తుంది.

## అలాంటి వారిలో బ్రెయిన్ క్యాన్సర్ లక్షణాలు..

ప్రపంచవ్యాప్తంగా జరిగే మరణాలకు ప్రధాన కారణాలలో క్యాన్సర్ ఒకటి. 2020లో 1 కోటి మందికి పైగా ప్రజలు క్యాన్సర్ కారణంగా మరణించారు. వీటిలో అత్యంత సాధారణమైనవి రొమ్ము క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, కడుపు క్యాన్సర్. చాలామంది వీటి బారిన పడి అవస్థలు పడుతుంటారు. క్యాన్సర్ కణాలను ఆలస్యంగా గుర్తించడం కూడా చికిత్సను ఆలస్యం చేసి, మరణానికి దారి తీస్తుంది. వాటిలో ఒకటి మెదడు క్యాన్సర్, ఇది అత్యంత ప్రమాదకరం. అందుకే ఈ క్యాన్సర్ ని ప్రారంభ దశలోనే గుర్తించడం చాలా ముఖ్యం. మరి ఈ క్యాన్సర్ లక్షణాలు ఏంటి ఎలా ఉంటాయో తెలుసుకుందాం. మెదడు క్యాన్సర్ లక్షణాలు అనేక రకాలుగా ఉండవచ్చు. కానీ చాలా సాధారణ లక్షణాలు అవి ఏంటంటే తలనొప్పి, ఇది ఉదయం ఎక్కువగా వస్తుంటుంది. ఇతర లక్షణాలు వాంతులు, చూపు మందగించడం, నడవడానికి, మాట్లాడటానికి ఇబ్బంది, శరీరం ఒక సగం తిమ్మిరి ఉంటాయి. ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. ఈ లక్షణాలు మహిళల్లో ఎక్కువగా కనిపిస్తాయి. కొన్నిసార్లు ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో బాధపడేవారిలో కూడా మెదడు క్యాన్సర్ లక్షణాలు కనిపిస్తాయి. దీని నివారణ సాధ్యమే. ఇది ప్రధానంగా కణితి పరిమాణం, స్థానం మీద ఆధారపడి ఉంటుంది. ఆపరేషన్ ద్వారా కణితిని తొలగించగలిగితే మంచిది. లేకపోతే రేడియేషన్ థెరపీ, కెమోథెరపీ, ఇతర రకాల వైద్యం అందిస్తారు.

## చికెన్ లివర్ ఆరోగ్య ప్రయోజనాలు

చాలామందికి నాన్‌వెజ్ అంటే చాలా ఇష్టం ఉంటుంది. అలాగే కొంత మందికి అయితే ముక్క లేనిదే ముద్ద దిగదు. అయితే నాన్‌వెజ్‌లో చికెన్, మటన్, ప్రాన్స్ అని రకరకాలుగా ఉంటాయి. వాటిలో ముఖ్యంగా ఎక్కువగా ఇష్టపడేది చికెన్ అనే చెప్పుకోవచ్చు. ఎందుకంటే.. సామాన్యులు సైతం కొనుక్కొని తినే ధర అందుబాటులో ఉంటుంది. అయితే చాలామంది చికెన్‌తో పాటు చికెన్ లివర్‌ను కూడా ఎంతో ఇష్టంగా తింటారు. వీటిని తినడం వల్ల చాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని అంటున్నారు నిపుణులు. మరి ఆ లాభాలేంటో ఇప్పుడు మనం చూద్దాం..చికెన్ లివర్‌లో సెలీనియం ఉంటుంది. అది గుండె జబ్బుల నుంచి రక్షణనిచ్చి.. హార్ట్ సమస్యల్ని దూరం చేస్తుంది. ఈ రోజుల్లో గుండె సమస్యలు విపరీతంగా పెరిగిపోయాయన్న సంగతి తెలిసిందే. అలాంటి వాటి నుండి బయట



పడాలంటే చికెన్ లివర్‌ని తీసుకోవడం మంచిది. అలాగే లివర్‌లో ఉండే ఫోలేట్ లైంగిక సామర్థ్యాన్ని పెంచేందుకు ఉపయోగపడుతుంది. అదేవిధంగా వీటిని తినడం వల్ల కండరాలు బలంగా ఉంటాయి. చికెన్ లివర్‌ని తీసుకోవడం వలన క్యాన్సర్ ప్రమాదం నుంచి కూడా బయటపడవచ్చని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. అలాగే వీటిలో ఉండే పోషకాలు రక్తాన్ని ఆరోగ్యంగా ఉండటమే కాకుండా బ్రెయిన్ పని తీరును కూడా మెరుగు పరుస్తుంది. చికెన్ లివర్‌లో విటమిన్ ఎ ఉంటుంది.

ఇది కంటిచూపును మెరుగుపరుస్తుంది. అదేవిధంగా ఎవరైన పోషకాహార లోపంతో బాధపడే వాళ్ళు ఉంటే చికెన్ లివర్‌ని తీసుకుంటే ఆ సమస్య నుండి బయటపడవచ్చు. ఇలా చికెన్ లివర్‌ని తీసుకోవడం వలన ఎన్నో రకాల సమస్యల నుండి విముక్తి పొంది ఆరోగ్యంగా హ్యాపీగా ఉండవచ్చు.

## బంతిపువ్వులో అనేక ఔషధగుణాలు

సాధారణంగా మనం పూజకు, అలంకరణకు ఉపయోగించే బంతి పువ్వులో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. పురాతన కాలం నుండి ఈ పువ్వులు, ఆకులను ఔషధంగా ఉపయోగిస్తున్నారు.మేరిగోల్డ్ పువ్వులో దాగి ఉన్న ఔషధ మూలకాలు వ్యాధులతో పోరాడడంలో ప్రభావవంతంగా పనిచేస్తుందంటున్నారు ఆయుర్వేద వైద్యనిపుణులు. ఈ పువ్వులో దాగి ఉన్న అనేక ఔషధ గుణాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.. పురాతన కాలంలో ప్రజలు పువ్వులు, ఆకులను ఔషధంగా ఉపయోగించారు. మేరిగోల్డ్ ఫ్లవర్ కూడా వాటిలో ఒకటి. ఇది ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, వ్యాధులను నయం చేయడానికి ఉపయోగించేవారు. చాలా మంది ఆయుర్వేద వైద్యులు ఇప్పటికీ ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. మేరిగోల్డ్‌లో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. మేరిగోల్డ్ పువ్వులలో యాంటీ ఫంగల్, యాంటీ-అలెర్జీ, యాంటీ-ఆక్సిడెంట్ లక్షణాలు ఉన్నాయి. ఇవి చర్మ సమస్యలతో పాటు క్యాన్సర్,



ట్యూమర్‌ల వంటి తీవ్రమైన వ్యాధులతో పోరాడడంలో సహాయపడతాయి. బంతి పువ్వులలో విటమిన్ ఎ, విటమిన్ బి, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి అనేక రకాల వ్యాధులతో పోరాడే శక్తిని ఇస్తాయి. ఇది ముఖ్యంగా జుట్టు రాలడం, చుండ్రు, తలలో ఫంగస్ వంటి జుట్టు సమస్యల చికిత్సలో ఉపయోగిస్తారు. దీని కారణంగా జుట్టు ఆరోగ్యంగా, బలంగా ఉంటుంది.వైద్య నిపుణుల ప్రకారం చుండ్రును తొలగించడానికి బంతి పువ్వులు, వేప ఆకులను ఉపయోగించడం సహజమైన మార్గమని చెబుతున్నారు. దీనికోసం ఈ రెండింటిని రెండు కప్పుల నీటిలో వేసి మరిగించి, నీరు సగానికి తగ్గినప్పుడు, అందులో నూనె కలిపి తలకు పట్టించాలని చెబుతున్నారు. మేరిగోల్డ్ పువ్వులు, దాని ఆకులలో ప్రోటీన్లు ఉంటాయి. ఇవి జుట్టు పెరుగుదలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ ఆకులను, కొబ్బరినూనెలో వేడి చేసి, చల్లారాక జుట్టుకు నూనెలా రాసుకోవాలి. ఇలా చేయడం ద్వారా జుట్టు అందంగా నిగనిగలాడుతుందంటున్నారు నిపుణులు.


## ఆ సమస్యలు ఉన్నవారు కొబ్బరి నీళ్లు తాగుతున్నారా!



కొబ్బరి నీళ్ళు తాగడం వల్ల చాలా ప్రయోజనాలు కలుగుతాయని అందరికీ తెలుసు. ఎందుకంటే ఇందులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. దీన్ని తాగడం వల్ల డీహైడ్రేషన్ సమస్య తలెత్తదు.అలాగే శరీరంలోని విషపదార్థాలను బయటకు పంపడంలో కొబ్బరి నీళ్లు సహాయపడతాయి. వ్యాయామం తర్వాత కొబ్బరి నీళ్లు తాగడం వల్ల కండరాలకు చాలా ఉపశమనం కలుగుతుందంటున్నారు నిపుణులు. ఇవన్నీ కొబ్బరి నీళ్ల వల్ల కలిగే ప్రయోజనాలే.. కానీ దీన్ని తాగడం వల్ల ప్రయోజనాలు మాత్రమే కాకుండా కొన్ని తీవ్రమైన నష్టాలు కూడా ఉంటాయని చాలా మందికి తెలిసి ఉండదు. ఔను ఇది నిజమే, కొబ్బరి నీళ్ళు తాగడం వల్ల కొంతమందిలో కొన్ని దుష్ప్రభావాలు కలుగుతాయి. మాయో క్లినిక్ ప్రకారం కొన్ని అనారోగ్య సమస్యలతో బాధపడే వారు కొబ్బరి నీళ్ళు తాగకుండా ఉండడమే మేలంటున్నారు నిపుణులు. లేదంటే వారి సమస్య మరింత తీవ్రమవుతుందంటున్నారు నిపుణులు.

షుగర్ స్థాయి పెరుగుతుంది..కొబ్బరి నీళ్లను ఎక్కువగా తాగితే రక్తంలో చక్కెర స్థాయి పెరుగుతుంది. ఇందులో కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఈ నీళ్లను అధికంగా తాగడం వల్ల కేలరీలు కూడా పెరుగుతాయంటున్నారు నిపుణులు. వీటిని అధిక పరిమాణంలో తీసుకోవడం వల్ల బరువు పెరగడమే కాకుండా రక్తంలో చక్కెర స్థాయిలను కూడా పెంచుతుంది. డయాబెటిస్ ఉన్నట్లయితే వారు రోజుకు ఒకటి కంటే ఎక్కువ గ్లాసు కొబ్బరి నీటిని తీసుకోవడం మానుకోవాలని చెబుతున్నారు.చర్మ అలెర్జీలు.. కొబ్బరి నీళ్లు తాగడం వల్ల కూడా కొందరిలో అలర్జీ సమస్యలు వస్తాయి. కొబ్బరి నీళ్ళు తాగడం వల్ల అలర్జీ ఉన్నవారిలో దురద, మంట, ఎర్రగా మారడం మొదలైన సంకేతాలు కనిపిస్తాయంటున్నారు నిపుణులు.తక్కువ రక్తపోటు.. తక్కువ రక్తపోటు సమస్య ఉన్నవారు కొబ్బరి నీటిని తీసుకునే ముందు తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించాలంటున్నారు నిపుణులు. కొబ్బరి నీళ్లలో పొటాషియం ఉండడంతో ఇది రక్తపోటు స్థాయిని మరింత తగ్గిస్తుంది. ఇక అధిక రక్తపోటు ప్రమాదం ఉన్నవారు కొబ్బరి నీరు తీసుకోవడం వల్ల ప్రయోజనాలు కలుగుతాయంటున్నారు నిపుణులు. ప్రత్యేకించి ఎటువంటి మందులు లేకుండా బీపీని నార్మల్‌గా ఉంచుకోవాలనుకుంటే కొబ్బరి నీళ్లు మంచి ఎంపిక. జీర్ణవ్యవస్థ పై చెడు ప్రభావం.. కొబ్బరి నీటిని ఎక్కువ మోతాదులో తీసుకుంటే అది జీర్ణవ్యవస్థ పై ప్రభావం చూపుతుంది. ఇందులో అధిక మొత్తంలో పొటాషియం ఉంటుంది. అదనపు పొటాషియం విరేచనాలకు కారణమవుతుంది. కడుపు ఉబ్బరంతో బాధపడుతున్నప్పటికీ ఎక్కువగా కొబ్బరి నీటిని తీసుకోవడం మానుకోవాలని చెబుతున్నారు. ఒక్కోసారి కొబ్బరి నీళ్లు ఎక్కువగా తాగడం వల్ల పొట్టలో అదనపు నీళ్లు పేరుకుపోతాయంటున్నారు. దీని వల్ల కడుపు ఉబ్బరం, అపానవాయువు ఏర్పడుతుందట.

## ఖర్జూరాలే కాదు వాటి గింజలు కూడా మేలు చేస్తాయి



ఖర్జూరాలు అంటే చాలా మందికి ఇష్టం. వీటి టేస్ట్ బాగుంటుంది కాబట్టి ఫ్యాన్స్ ఎక్కువ ఉంటారు. ప్యాకెట్స్ లో తీసుకుంటే రూ. 10 కాబట్టి పిల్లలు కూడా చాలా ఇష్టంగా తింటారు. ఇక కిలో తీసుకున్నా కూడా కాస్త తక్కువ రేటు ఉంటుంది కాబట్టి చాలా మంది ఇష్టంగా తింటారు. అయితే ఈ ఖర్జూరాలను డేట్స్ అని పిలుస్తారు.. ఇవి మన ఆరోగ్యానికి ఎన్నో విధాలుగా మేలు చేస్తాయి. అయితే మనలో ప్రతి ఒక్కరూ ఖర్జూర పండును తినేసి దాని విత్తనాలను పనికిరావని పారేస్తుంటారు. కానీ ఈ గింజలు కూడా మనకు ఎన్నో విధాలుగా ఉపయోగపడతాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఖర్జూరంలో ఐరన్, కాల్షియం, ఫైబర్, ప్రొటీన్, పొటాషియం, మెగ్నీషియం, విటమిన్ బి-6 అధికంగా ఉంటాయి. శరీరంలో ఐరన్ కంటెంట్ పెరగడం నుంచి రక్త ఉత్పత్తిని ఉత్తేజపరిచే వరకు, ఖర్జూరాలు ఎన్నో ప్రయోజనాలను చేకూరుస్తాయి. ఖర్జూరంలో ఫైబర్, పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు వంటి ముఖ్యమైన పోషకాలు కూడా ఇందులో ఉంటాయి. అయితే ఈ ఖర్జూరాలు తిని గింజలను ఉమ్మేస్తుంటారు కదా. కానీ అలా చేయకుండా వాటిని ఉపయోగిస్తే చాలా ప్రయోజనాలు ఉంటాయి. అవేంటంటే? ఖర్జూరం గింజలతో కాఫీని తయారు చేసుకోవచ్చు. దీని కోసం ఖర్జూరాలను ఎండబెట్టి మెత్తగా పౌడర్ చేసుకోవాలి. దీన్ని నీళ్లలో నానబెట్టి మళ్లీ ఎండబెట్టి ఖర్జూరం సిరప్ దాల్చిన చెక్క, యాలకుల పొడి, వేసి ఆ తర్వాత వాటికి వేడి పాలు కలిపి కాఫీని తయారుచేసుకోవాలి. ఇది ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది అంటున్నారు నిపుణులు.ఖర్జూర గింజలను బాడీ స్క్రబ్ గా ఉపగించవచ్చు. ఈ బాడీ స్క్రబ్ వల్ల మీ శరీరంలోని మృతకణాలు తొలిగిపోతాయి. ఇందుకోసం ఖర్జూరం గింజలను పొడిగా చేసుకోవాలి. అందులో కావాల్సినంత మేర పెరుగును వేసి చిక్కటి పేస్ట్ లా చేసుకోవాలి.. దీన్ని శరీరానికి అప్లై చేసి స్క్రబ్ చేయండి. కోకో పౌడర్ ను ఉపయోగించే వారు దాని ప్లేస్ లో బేకింగ్ ఖర్జూర గింజలను ఉపయోగించవచ్చు. అయితే వీటిని ఎక్కువగా మాత్రం ఉపయోగించకూడదు. లిమిట్ లో ఉపయోగించాలి. దీని వల్ల ఎలాంటి హాని జరగదు. ఖర్జూరం గింజలను మొక్కలకు కంపోస్ట్ కూడా ఉపయోగించవచ్చు. ఇందుకోసం ఖర్జూరం గింజలను పగులగొట్టి పొడి చేయండి. దీన్ని మట్టిలో కలపండి. దీన్ని మొక్కలకు ఎరువుగా వేస్తుంటారు కూడా. ఈ ఎరువు వల్ల మంచి పోషకాలు అందుతాయని నిపుణులు చెబుతున్నారు.

## పరగడుపున బొప్పాయితో తింటే.. నమ్మలేనన్ని ప్రయోజనాలు

ఆరోగ్యానికి మేలు చేసే పండ్లలో బొప్పాయి కూడా ఒకటి. సాధారణంగా ఈ పండును ప్రతి ఒక్కరూ వాళ్ల డైలీ లైఫ్‌లో చేర్చుకుంటారు. తినడానికి తియ్యగా ఉండే బొప్పాయిలో పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇందులో ఉండే పపైన్ అనే ఎంజైమ్ జీర్ణ ప్రకియను వేగవంతం చేయడంలో బాగా ఉపయోగపడుతుంది. ప్లేట్‌లెట్స్ సంఖ్య తక్కువగా ఉన్నవారు ఈ పండ్లను లేదా ఆకుల జ్యూస్ తాగితే మంచి ఫలితం ఉంటుంది. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ కూడా ఈ పండును తింటే ఆరోగ్యంగా ఉంటారు. అయితే గర్భిణులు మాత్రం ఈ పండును తినకూడదని వైద్య నిపుణులు చెబ్నుతుంటారు. అయితే చాలామంది ఈ పండును ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌గా తింటుంటారు. ఇలా పరగుడుపున ఈ పండును తినడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయా? అని సందేహ పడుతున్నారు. ఇందులో కెరోటినాయిడ్స్, మోనోటెర్పెనాయిడ్స్, ఆల్కలాయిడ్స్, ఫ్లేవనాయిడ్స్, విటమిన్లు, మినరల్స్, సూక్ష్మపోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి శరీరానికి మేలు చేయడమే. కానీ హాని చేయవని వైద్య నిపుణులు చెబుతున్నారు.

మరి పరగడుపున బొప్పాయి పండును తినడం వల్ల ఎలాంటి ప్రయోజనాలో ఈ స్టోరీలో తెలుసుకుందాం. ఉదయాన్నే ఖాళీ కడుపుతో బొప్పాయి తినడం వల్ల బాడీ డిటాక్స్ అవుతుంది. శరీరంలో ఉండే టాక్సిన్లను బయటకు పంపడంలో ప్రధాన పాత్ర వహిస్తుంది. గుండె సమస్యలు, జీర్ణ సమస్యలు రాకుండా ఉండటాన్ని కాపాడుతుంది. కొందరు మలబద్ధకం సమస్యతో బాధపడుతుంటారు. ఇలాంటి వారు ఉదయాన్నే బొప్పాయిని తినడం వల్ల విముక్తి పొందుతారు. కొందరు గ్యాస్ట్రిక్ వంటి సమస్యలతో ఇబ్బంది పడుతుంటారు. ఇలాంటి వారు డైలీ బొప్పాయి పండు తింటే సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇందులో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. వీటిని తినడం వల్ల బరువు నియంత్రణలో ఉండటంతో పాటు రక్తంలో చక్కెర స్థాయిలు కూడా పెరగకుండా అదుపులో ఉంటాయి. బొప్పాయిలో మైరిసెటిన్, విటమిన్ సితో పాటు యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో బాగా ఉపయోగపడతాయి. అలాగే శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడే శక్తిని కూడా ఇస్తుంది. ఖాళీ కడుపుతో బొప్పాయి పండు తినడం వల్ల రోజంతా యాక్టివ్‌గా ఉంటారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY **SIRASALA SURESH KUMAR**, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: **APTEL/2023/86845**, E-Mail:**janamnews19@gmail.com**